ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -335 పేజీలు - 08 వెల - 06/-
సోమవారం 10 మార్చి 2025

# ఛాంపియన్స్ ట్రోఫీ విజేత టీమిండియా...








**ఫైనల్లో కివీస్ మటాష్**

**4 వికెట్ల తేడాతో ఇండియా విన్**

**252 పరుగుల టార్గెట్ ను 49 ఓవర్లలో కొట్టేసిన రోహిత్ సేన**

**రాణించిన హిట్ మ్యాన్...**

**కీలక ఇన్నింగ్స్ ఆడిన శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్**

రోహిత్ శర్మ నాయకత్వంలోని టీమిండియా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో విజేతగా నిలిచింది. ఇవాళ దుబాయ్ లో న్యూజిలాండ్ తో జరిగిన ఫైనల్లో టీమిండియా 4 వికెట్ల తేడాతో విజయకేతనం ఎగురవేసింది. కివీస్ నిర్దేశించిన 252 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా మరో ఓవర్ మిగిలుండగానే ఛేదించింది. కోహ్లీ తప్ప మిగతా ప్రధాన బ్యాటర్లందరూ రాణించిన వేళ... 49 ఓవర్లలో 6 వికెట్లకు 254 పరుగులు చేసి ఛాంపియన్స్ ట్రోఫీలో ఛాంపియన్ గా నిలిచింది. చివర్లో రవీంద్ర జడేజా విన్నింగ్ షాట్ గా బౌండరీ కొట్టడంతో టీమిండియా ఆటగాళ్లు డ్రెస్సింగ్ రూం నుంచి మైదానంలోకి పరుగులు తీశారు.

ఈ మ్యాచ్ లో న్యూజిలాండ్ ఆటను కూడా తక్కువ చేయలేం. ఆ జట్టు సాధించింది 251 పరుగులే అయినప్పటికీ, ఆ స్కోరును కాపాడుకునేందుకు చివరి వరకు పట్టువిడవకుండా పోరాడింది. అయితే, భారత బ్యాట్స్ మెన్ పట్టుదల ముందు కివీస్ ఎత్తుగడలు పనిచేయలేదు. టీమిండియా ఇన్నింగ్స్ చూస్తే... కెప్టెన్ రోహిత్ శర్మ ముందుండి ఇన్నింగ్స్ నడిపించాడు. హిట్ మ్యాన్ 83 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సులతో 76 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్ మన్ గిల్ 31 పరుగులు చేయగా... మాంచి ఫామ్ లో ఉన్న శ్రేయస్ అయ్యర్ 62 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులతో 48 పరుగులు చేశాడు. అక్షర్ పటేల్ 29, కేఎల్ రాహుల్ 34 (నాటౌట్), జడేజా 9 (నాటౌట్) తలో చేయి వేసి టీమిండియాను గెలుపు తీరాలకు చేర్చారు. కివీస్ బౌలర్లలో మిచెల్ శాంట్నర్ 2, మైకేల్ బ్రేస్వెల్ 2, కైల్ జేమీసన్ 1, రచిన్ రవీంద్ర 1 వికెట్ తీశారు.

కాగా, ఈ టోర్నీలో టీమిండియా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. అంతేకాదు, టోర్నీలో ఒక్కసారి కూడా టాస్ గెలవకుండానే ఏకంగా టైటిల్ నెగ్గడం విశేషం.

మిగతా 6లో

# బలహీనవర్గాలకే

## మూడు ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ

**ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు**

**మార్చి 20న పోలింగ్**

**టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా బీదా రవిచంద్ర, కావలి గ్రీష్మ, బీటీ నాయుడు**



అమరావతి **మార్చి 9 (రిపబ్లిక్ న్యూస్)**

ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు మార్చి 20న ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. పొత్తులో భాగంగా జనసేనకు 1, బీజేపీకి 1 ఎమ్మెల్సీ స్థానం కేటాయించిన టీడీపీ... మిగిలిన 3 ఎమ్మెల్సీ స్థానాలకు నేడు అభ్యర్థులను ప్రకటించింది. బీదా రవిచంద్ర, కావలి గ్రీష్మ, బీటీ నాయుడులను టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా సీఎం చంద్రబాబు ఖరారు చేశారు. ఈ ముగ్గురిలో ఒకరు ఎస్సీ కాగా, ఇద్దరు బీసీ సామాజిక వర్గానికి చెందినవారు.

శ్రీకాకుళంకు చెందిన కావలి గ్రీష్మ మాజీ స్పీకర్ ప్రతిభా భారతి కుమార్తె. ఇక, నెల్లూరు జిల్లాకు చెందిన బీదా రవిచంద్ర మొదటి నుంచి పార్టీకి నమ్మకంగా సేవలందిస్తున్నారు. బీటీ నాయుడు కర్నూలు జిల్లా బీసీ సామాజిక వర్గానికి చెందిన నేత.కాగా, జనసేన నుంచి నాగబాబు ఎమ్మెల్సీ అవకాశం దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఆయన ఇటీవలే నామినేషన్ కూడా వేశారు.

# అభ్యర్థులు ఖరారు

**ఎంఎల్ఎ కోటా ఎంఎల్సిఅభ్యర్థులుగా**

**అద్దంకి దయాకర్,విజయశాంతి, శంకర్ నాయక్**

**అభ్యర్థులఎంపికలో సామాజిక సమతూకం**

**బిఆర్ఎస్ అభ్యర్థిగా దాసోజు**

**శ్రవణ్, సిపిఐ అభ్యర్థిగా నెల్లికంటి**

**సత్యం యాదవ్ నేడు నామినేషన్ల దాఖలు**

**నల్లగొండ జిల్లాకునాలుగు ఎంఎల్సిలు**



హైదరాబాద్ **మార్చి 9 (రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులను ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. నాలుగు స్థానాల్లో ఒక స్థానాన్ని సీపీఐకి కేటాయించింది. మిగిలిన మూడు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లను ఖరారు చేసినట్టు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యేల కోటా నుంచి ఐదు ఎమ్మెల్సీల ఎన్నికకు ఈ నెల 10వ తేదీలోగా నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. ఎమ్మెల్యేల సంఖ్యాబలం ఆధారంగా మూడు కాంగ్రెస్‌కు, ఒకటి బిఆర్ఎస్ కు వస్తాయి. ఐదో స్థానం కోసం ఎంఐఎంతోపాటు మరికొన్ని ఓట్లు అవసరమవుతాయి. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారు ఓట్లువేస్తే కాంగ్రెస్‌కు నాలుగో సీటు లభించే అవకాశం ఉన్నా సుప్రీంకోర్టులో కేసు నేపథ్యంలో ఈ ఎమ్మెల్యేలు ఎలాంటి వైఖరి తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమకు ఎమ్మెల్సీ స్థానం ఇవ్వాలని సీపీఐ కోరింది.

## టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ మృతి

**తిరుపతిలో గుండెపోటుతో మరణించిన గరిమెళ్ల**

**గరిమెళ్ల వయసు 76 సంవత్సరాలు**

**ప్రగాఢ సానుభూతి తెలిపిన టీటీడీ చైర్మన్**



2లో

# నేటినుంచే పార్లమెంటు

**మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనకు లోక్‌సభ ఆమోదం కోరనున్న అమిత్ షా**

**మణిపూర్, వక్ఫ్ బిల్లుపై సర్కారును నిలదీయనున్న ప్రతిపక్షాలు**

**నియోజకవర్గాల పునర్విభజన, త్రిభాషా సూత్రంపైనా ఆందోళన**

న్యూఢిల్లీ, **మార్చి 9 (రిపబ్లిక్ న్యూస్) : :**

పార్లమెంటు రెండో విడత బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా జరగనున్నాయి. సోమవారం నుంచి ప్రారంభమయ్యే సమావేశాలు రణరంగాన్ని తలపించే అవకాశాలు ఉన్నాయి. అధికార బీజేపీ, ప్రతిపక్ష సభ్యుల మ?ధ్య తొలి రోజు నుంచే వాగ్యుద్ధాలు జరగనున్నాయి. హింసాకాండతో అతలాకుతలమైన మణిపూర్‌లో విధించిన రాష్ట్రపతి పాలనకూ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సోమవారమే లోక్‌సభ ఆమోదముద్ర కోరనున్నారు



మిగతాది 2లో...

# సహాయక చర్యల్లో పురోగతి

**ఎస్ఎల్బీసీ టన్నెల్ నుంచి ఎట్టకేలకు ఒక మృతదేహం వెలికితీత**

**గత నెల 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం**

**8 మంది గల్లంతు**

**16 రోజులుగా కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్**



హైదరాబాద్ **మార్చి 9 (రిపబ్లిక్ న్యూస్)**

ప్రమాదం జరిగిన 16 రోజులకు ఎట్టకేలకు ఎస్ఎల్బీసీ టన్నెల్ నుంచి ఒక మృతదేహాన్ని వెలికితీశారు. మృతదేహం బాగా కుళ్లిపోయి నుజ్జునుజ్జయిన స్థితిలో ఉంది. ఆ మృతదేహం టన్నెల్ బోరింగ్ మెషీన్ ఆపరేటర్ గురుప్రీత్ సింగ్ ది అని భావిస్తున్నారు. అయితే, అతడి కుటుంబ సభ్యులు గుర్తించిన తర్వాత ఓ నిర్ధారణకు రానున్నారు. కాగా, మృతుడి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షలు అందించనున్నట్టు తెలుస్తోంది. టన్నెల్ నుంచి వెలికితీసిన మృతదేహాన్ని నాగర్ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. టన్నెల్ ప్రమాదంలో మొత్తం 8 మంది గల్లంతైన సంగతి తెలిసిందే.

# అభ్యర్థులు ఖరారు

సీపీఐ అగ్ర నాయకత్వం కూడా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో మాట్లాడారు. దీంతో ఆ పార్టీకి ఒక స్థానం కేటాయించారు. అభ్యర్థి ఎంపికపై ఇప్పటికే సీపీఐ రాష్ట్ర కార్యవర్గం చర్చిస్తోంది. ఆ పార్టీ తరపున ఎమ్మెల్సీ ఆశావహుల్లో నెల్లికంటి సత్యం యాదవ్, చాడ వెంకటరెడ్డి ఉన్నారు. సీపీఐ అభ్యర్థిని ప్రకటించే అవకాశముంది.మూడు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ : టీడీపీ లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక విషయంలో ఉత్కంఠకు తెరపడింది. పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర కసరత్తు తర్వాత మూడు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించారు. కావలి గ్రీష్మ(ఎస్సీ), బీద రవిచంద్ర (బీసీ), బీటీ నాయుడు (బీసీ)కు అవకాశం కల్పించారు. సోమవారంతో నామినేషన్ గడువు ముగియనుండటంతో ఎంపికైన అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సిద్ధం చేసుకుంటున్నారు.

# నేటినుంచే పార్లమెంటు

ఆ తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మణిపూర్‌కు సంబంధించి బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశపెట్టబోతున్నారు. ఇక ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వక్ఫ్ బిల్లు కూడా ఈ సమావేశాల్లోనే పార్లమెంట్ ముందుకు రానుంది. మణిపూర్‌లో రెండేళ్లుగా జరుగుతున్న హింసను అదుపు చేయలేక.. గత నెలలో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌తో రాజీనామా చేయించి, రాష్ట్రపతి పాలన విధించాల్సి రావడంపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మణిపూర్‌లో హింసాకాండ ఆగకపోవడంపై సర్కారును నిలదీయనున్నాయి. మరోవైపు వక్ఫ్ బిల్లును పరిశీలించేందుకు వేసిన సంయుక్త పార్లమెంటు కమిటీ (జేపీసీ)లో తమ అభ్యంతరాలను తిరస్కరించి కేవలం ఎన్డీయే సభ్యుల ఆమోదంతో బిల్లుకు ఆమోదముద్ర వేసినందుకు ప్రతిపక్ష సభ్యులు గత సమావేశాల్లోనే గందరగోళం సృష్టించారు.

ప్రతిపక్షాలు ఎంత గొడవ చేసినా సాధ్యమైనంత త్వరలో వక్ఫ్ బిల్లును చట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పార్లమెంట్ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు ఇప్పటికే ప్రకటించారు. ఇండియా కూటమి పార్టీలన్నీ వక్ఫ్ బిల్లును వ్యతిరేకించేందుకు వ్యూహ రచన చేస్తాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ప్రకటించారు. సోమవారం రాజ్యసభలో రైల్వే సవరణ బిల్లు, సహకార సంఘాల్లో పనిచేసే వ్యక్తులకు తగిన శిక్షణను అందించేందుకు త్రిభువన్ సహకారీ బిల్లును కూడా ప్రవేశపెట్టనున్నారు. మరోవైపు నియోజకవర్గాల పునర్విభజన, త్రిభాషా సూత్రం ద్వారా హిందీని దక్షిణాదిపై రుద్దడం, భారత్‌పై అమెరికా టారిఫ్‌లు విధించడంపై కూడా ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నాయి. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేపట్టరాదని డీఎంకే సహా పలు పార్టీలు డిమాండ్ చేయనున్నాయి.

# ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌కు అస్వస్థత

న్యూఢిల్లీ, **మార్చి 9 (రిపబ్లిక్ న్యూస్) : :**

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అస్వస్థతకు గురయ్యారు. శనివారం అర్ధరాత్రి దాటాక ఆయనకు ఛాతీ నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు, వ్యక్తిగత సిబ్బంది హుటాహుటిన ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రికి తలించినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజీవ్ నారంగ్ ఆధ్వర్యంలో క్రిటికల్ కేర్ యూనిట్ (సీసీయూ)లో వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఆదివారం ప్రధాని మోదీ ఎయిమ్స్‌కు వెళ్లి ధన్‌ఖడ్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి సమాచారం తెలుసుకున్నారు. ఆ తర్వాత ధన్‌ఖడ్ ఆరోగ్యంగా ఉండాలని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా సైతం ఆస్పత్రికి వెళ్లి ధన్‌ఖడ్‌ను పరామర్శించారు.

# టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ మృతి

సంగీత దిగ్గజం, ప్రముఖ గాయకుడు, టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ కన్నుమూశారు. ఆయన వయసు 76 సంవత్సరాలు. తిరుపతిలోని తన స్వగృహంలో గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. గరిమెళ్ల మృతిపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు స్పందించారు. గరిమెళ్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుకుంటున్నానని వెల్లడించారు. సంప్రదాయ సంగీత ప్రపంచానికి గరిమెళ్ల మృతి తీరని లోటు అని పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన విద్యాంసుడిగా గరిమెళ్ల విశేష సేవలందించారని బీఆర్ నాయుడు కొనియాడారు. వెయ్యికి పైగా అన్నమాచార్య సంకీర్తనలకు స్వరకల్పన చేసిన ఘనత గరిమెళ్ల సొంతం అని కీర్తించారు. వినరో భాగ్యము విష్ణు కథ, జగడపు చనువుల జాజర, పిడికిత తలంబ్రాల పెండ్లి కూతురు వంటి సుప్రసిద్ధ అన్నమాచార్య కీర్తనలకు ఆయన స్వరాలు సమకూర్చారని వివరించారు. సంప్రదాయ, కర్నాటక, లలిత, జానపద సంగీతంలోనూ ఆయన ప్రసిద్ధులు అని బీఆర్ నాయుడు వివరించారు

# భారత్‌కు యుద్ధ ముప్పు

## ఆర్మీ చీఫ్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, **మార్చి 9 (రిపబ్లిక్ న్యూస్) : :**



రెండు పొరుగు దేశాల నుంచి ఏకకాలంలో భారత్‌కు యుద్ధ ముప్పు పొంచివుందంటూ ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన సైనిక సన్నద్ధత, సరిహద్దుల వెంబడి పరిస్థితులు, బంగ్లాదేశ్ అంశం తదితర అంశాలపై అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

భారత్‌కు వ్యతిరేకంగా చైనా, పాకిస్థాన్‌లు కుమ్మక్కవుతున్నాయని ఆయన నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. ఉగ్రవాదానికి కేంద్ర బిందువు అయిన పాక్, మన పొరుగున ఉన్న ఏ దేశంతోనైనా సన్నిహిత సంబంధాలు పెట్టుకోవడం ఆందోళనకరమని అన్నారు. ఎందుకంటే ఆ దేశాన్ని కూడా పాక్ ఉగ్రవాద చర్యలకు ఉపయోగించుకునే అవకాశం ఉండటమేనని పేర్కొన్నారు.చైనాలో తయారైన సైనిక ఉత్పత్తులను పాక్ వినియోగిస్తోందని, కుమ్మక్కుకు సంబంధించి నేడున్న పరిస్థితి ఇది అని ఆయన అన్నారు. ఆ రెండు దేశాల మధ్య కుట్రపూరిత సంబంధాలు ఉన్నాయన్న వాస్తవాన్ని భారత్ అంగీకరించక తప్పదని స్పష్టం చేశారు. బంగ్లాదేశ్‌కు సంబంధించి ఇప్పుడే ఒక నిర్ణయానికి రావడం తొందరపాటు అవుతుందని అన్నారు. అయితే, భారత్ - బంగ్లాదేశ్‌ల మధ్య సైనిక బంధం బలంగానే ఉందని ఆయన పేర్కొన్నారు.

# వేసవి ఆరంభంలోనే మండుతున్న ఎండలు..

విశాఖపట్నం, మార్చి 9: దేశవ్యాప్తంగా వాతావరణంలో అనేక మార్పులు వస్తున్నాయి. ఏటేటా నిపుణుల అంచనాలకు భిన్నంగా రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేడి వాతావరణం, రోజుల తరబడి వడగాడ్పులు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది వేసవి మరింత వేడిగా ఉంటుందని ఇప్పటికే భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. అయితే పెరుగుతున్న ఎండలు, వడగాడ్పులపై పసిఫిక్ మహాసముద్రంలో కొనసాగుతున్న 'లానినా' ప్రభావం ఉండబోదని నిపుణులు అంచనా వేస్తున్నారు. లానినాతో పసిఫిక్ మహాసముద్రంలో చల్లగా ఉండే ఉపరితల ఉష్ణోగ్రతల ప్రభావంతో దేశంలో వేసవి కొంత చల్లగా ఉంటుందన్న అంచనాలకు భిన్నంగా ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో ఎండలు మండుతున్నాయి. సాధారణంకంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు, తీవ్రమైన దీర్ఘకాల వేడి తరంగాలతో 1901 నుంచి ఇప్పటి వరకు ఈ ఏడాది ఫిబ్రవరి అత్యంత వేడి నెలగా నమోదైంది. ఈసారి వెచ్చని శీతాకాలం, తక్కువ వ్యవధిలో వసంతకాలం కొనసాగిందని ముంబై ఐఐటీ చెందిన సెంటర్‌ఫర్ క్లైమేట్ స్టడీస్ అసోసియేట్ ప్రొఫెసర్ అర్పితా పేర్కొన్నారు.



లానినా కాలపరిమితి స్వల్పమే: డబ్ల్యూఎంవో

సాధారణంగా లానినా ఉంటే చల్లని వాతావరణం, ఎల్‌నినో కొనసాగితే వేడి వాతావరణం నెలకొంటాయి. అయితే వాతావరణంలో మార్పుల ప్రభావంతో లానినా కొనసాగినా.. వేడి ప్రభావం కనిపిస్తుందని మరికొందరు నిపుణులు అభిప్రాయపడ్డారు. గతేడాది ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో ఏర్పడాల్సిన లానినా ఒకింత ఆలస్యంగా డిసెంబరులో వచ్చిందని ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంవో) పేర్కొంది. ప్రస్తుత లానినా కాలపరిమితి స్వల్పమేనని, వచ్చే నెలాఖరుకు పసిఫిక్ మహాసముద్రంలో తటస్థ పరిస్థితులు ఏర్పడతాయని తాజాగా వెల్లడించింది. కాగా, గతేడాది దేశంలో రోజుల తరబడి వడగాడ్పులు కొనసాగాయని నిపుణులు గుర్తుచేస్తున్నారు. గాంధీనగర్ ఐఐటీ ప్రొఫెసర్ విమల్ మిశ్రా మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల ప్రభావంతో గతనెల నుంచి దేశంలో వెచ్చని వాతావరణం చూస్తున్నామని, వచ్చే రెండు, మూడు నెలల్లో వడగాడ్పుల తీవ్రతను చవిచూస్తామని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న బలహీనమైన లానినా ఉపశమనం కలిగించకపోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. ఆదివారం నంద్యా ల జిల్లా ఆలమూరులో 40.3, కర్నూలు జిల్లా లద్దగిరిలో 39.6, కడప జిల్లా నల్లచెరువుపల్లిలో 39.4, శ్రీసత్యసాయి జిల్లా కుటగుల్ల, పెనుగొండలో 38.9 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరికొన్ని మండలాల్లో వడగాడ్పులు వీచాయి. సోమవారం అల్లూరి జిల్లా చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, మన్యం, అల్లూరి, ఏలూరు జిల్లాల్లోని కొన్ని మండలాల్లో వడగాడ్పులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

# కేంద్రీయ విద్యాలయాల్లో సీటు దక్కాలంటే అర్హతలు, మార్గదర్శకాలు

**హైదరాబాద్ :** కేంద్రీయ విద్యాలయాల్లో సీట్ల భర్తీ కోసం నోటిఫికేషన్ జారీ అయింది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి కేంద్రీయ విద్యాలయ సంఘటన్ అర్హతలు.. దరఖాస్తు విధానం గురించి స్పష్టత ఇచ్చింది. 11వ తరగతి వరకు ప్రవేశాలు కల్పించనుండగా ఒకటో తరగతిలో ప్రవేశాలకు మాత్రమే ఆన్?లైన్?లో దరఖాస్తు అవకాశం కల్పించింది. మిగిలిన తరగతుల్లో ప్రవేశాలకు విద్యాలయా లకు వెళ్లి నేరుగా దరఖా స్తులు సమర్పించాలి.విద్యార్థుల వయో పరిమితి పైన నోటి ఫికేషన్ లో స్పష్టత ఇచ్చారు.తాజా నోటిఫికేషన్‌కేంద్రీయ విద్యాలయాల్లో 2025-26 అడ్మిషన్లకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఒకటో తరగతిలో చేరేందుకు మార్చి 31వ తేదీ నాటికి ఆరు నుంచి 8 ఏళ్ల మధ్యలో వయసు ఉన్న విద్యార్థులు అర హ్హులుగా పేర్కొన్నారు. జనన, కుల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి. దరఖాస్తులను పరిశీలించి, లాటరీలో ఎంపికైన విద్యార్థుల వివ రాలను విద్యాలయం సంఘటన్ నేరుగా ఆయా కేవీఎస్?లకు అందజేస్తుంది. మిగిలిన తరగతుల్లో ప్రవేశాలకు విద్యాలయాలకు వెళ్లి నేరుగా దరఖాస్తులు సమ ర్పించాలి.




ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు లాటరీ పద్ధతిలో సీట్ల కేటాయించనున్నారు. తొలి జాబితా ఈనెల 25న, రెండో జాబితా ఏప్రిల్?2న, మూడో జాబితా ఏప్రిల్?7న ఉంటుంది.వీరికి ప్రాధాన్యతఇక, అడ్మిషన్లలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు, మాజీ సైనిక ఉద్యోగుల పిల్లలకు ప్రథమ ప్రాధాన్యం ఉంటుంది. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వ అనుబంధ సం స్థల ఉద్యోగుల పిల్లలకు ద్వితీయ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు తృతీయ ప్రాధాన్యం కల్పిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంస్థల ఉద్యోగుల చిన్నారులకు నాలుగో ప్రాధాన్యం ఉంటుంది. విద్యాహక్కు చట్టం కింద 10 సీట్లు పాఠశాలకు ఐదు కిలోమీటర్ల పరిధిలోని వారు అర్హులుగా పేర్కొన్నారు. కేంద్రీయ విద్యాలయాల్లో 1 నుంచి 11వ తరగతి వరకు ప్రవేశాలకు రిజర్వేషన్ ఎస్సీ 15 శాతం, ఎస్టీ 7.5 శాతం, ఓబీసీ 27 శాతం, దివ్యాంగులకు 3 శాతం ఉంటుంది.ఎంపిక ఇలారెండో తరగతిలో ప్రవేశానికి 7-9 ఏళ్లు, 3, 4వ తరగతుల విద్యార్థులకు 8-10ఏళ్ల వయస్సు, 5వ తరగతికి 9-11, ఆరుకు 10-12గా వెల్లడించారు. అదే విధంగా 7వ తరగతికి 11-13, 8వ తరగతికి 12-14, 9వ తరగతికి 13-15, 10వ తరగతికి 14-16 ఏళ్ల మధ్య ఉండాలని నోటిఫి కేషన్ లో స్పష్టం చేసారు. రిజర్వుడ్ కేటగిరీ విద్యార్థులకు వయోపరిమితిలో సడలింపు ఇస్తా రు. కేంద్రీయ విద్యాలయాల్లో ప్రతి తరగతికి రెండు సెక్షన్లు, ప్రతి సెక్షన్‌కు 40 సీట్ల చొప్పున 80 మందికి ప్రవేశం ఉంటు ందని వివరించారు.ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ లాటరీ సిస్టమ్ ద్వారా ఎంపిక చేయనుండగా 2నుంచి 8వ తంగతి వర కు ప్రాధాన్యతల ఆధారంగా సీట్లు కేటాయిస్తారు.

# ఇక కన్ఫామ్ టికెట్ ఉంటేనే రైల్వే కీలక నిర్ణయం

**ఢిల్లీ:**రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యల పైన ఉన్నత స్థాయి సమీక్ష జరిగింది. ఢిల్లీలో జరిగిన తొక్కిసలాట.. పలువురు ప్రాణాలు కోల్పోవ టంతో తక్షణ చర్యల పైన రైల్వే శాఖ ఫోకస్ చేసింది. మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక సమీక్ష చేసారు. అందులో భాగంగా రైల్వే స్టేషన్లలో ప్రధాన రైళ్లు వచ్చే వేళ.. అధికంగా రద్దీగా ఉండే స్టేషన్లుగా దేశ వ్యాప్తంగా గుర్తించిన 60 స్టేషన్లలో ఒక ప్లాట్ ఫాం పైకి అనుమతించే విషయంలో నిర్ణయం తీసుకున్నారు.కన్ఫామ్ టికెట్ ఉంటేనేఇకపై కన్ఫామ్ టికెట్ ఉన్న ప్రయా ణికులను మాత్రమే ప్లాట్‌ఫామ్‌పైకి అనుమతించనున్నారు. దేశంలో అతిపెద్దవైన 60 రైల్వే స్టేషన్లలో ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. స్టేషన్లలో రద్దీని తగ్గించడంతో పాటు ప్రయా ణికుల భద్రతను నిర్ధారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ప్రయాణీకులను సాగనంపేం దుకు కోసం బంధువులు, మిత్రులు ప్రధాన స్టేషన్లలో పెద్ద సం ఖ్యలో వస్తున్న విషయాన్ని రైల్వే



అధికారులు వివరించారు. దీని కారణం గా అసలైన ప్రయాణీకులకు ఇబ్బందులు ఎదురవు తున్నాయనే అంశం పైన ఈ సమీక్ష లో చర్చ జరిగింది. దీంతో, ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ స్టేషన్లలో అమలుదేశ వ్యాప్తంగా రద్దీ ఎక్కువగా ఉండే 60 ప్రధాన రైల్వే స్టేషన్లలో ఈ విధానం ముందుగా అమలు చేయాలని డిసైడ్ అయ్యారు. ఢిల్లీ, ముంబాయి, చెన్నై, బెంగళూరు సిటీ, ఛత్రపతి రైల్వే స్టేషన్ తో పాటుగా పలు ముఖ్యమైన జంక్షన్లు అందులో ఉన్నాయి. ప్లాట్ ఫాం మీదకు ప్రయాణీకులను మాత్రమే అమలు చేయనున్నారు. ఇక, వారితో వచ్చే వారికి ప్లాట్ ఫాం మీదకు అనుమతించరు. స్టేషన్ ప్రాంగణంలోనే వారికి వీడ్కోలు పలకాల్సి ఉంటుంది. తొలి విడతలో ఈ 60 స్టేషన్లలో అమలు ప్రక్రియ పరిశీలించిన తరువాత విడతల వారీ గా దేశ వ్యాప్తంగా అమలు చేయాలని రైల్వే శాఖ భావిస్తోంది.కీలక నిర్ణయాలుఇదే సమీక్షలో మరి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎంపిక చేసిన స్టేషన్లలో ప్లాట్ ఫాంల పైన రద్దీని పర్యవేక్షించి.. నియంత్రించేందుకు సీసీ కెమే రాలతో పాటుగా ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ప్లాట్ ఫాం ల పైన సమన్వయం కోసం స్టేషన్లలో పని చేసే రైల్వే సిబ్బందిని అదనంగా నియమించనున్నారు. ఈ నిర్ణయాలు తక్షణం అమల్లోకి తీసు కురావాలని డిసైడ్ అయ్యారు. దీంతో, ఇక ఈ 60 రైల్వే స్టేష న్లలో కన్ఫర్మ్ టికెట్ ఉంటేనే ప్లాట్ ఫాం పైకి ఎంట్రీ దక్కనుంది.

# అమరావతికి మరో మణిహారం

**అమరావతి :**ఏపీ రాజధాని అమరావతి కేంద్రంగా ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. రాజధాని పనులు ఈ నెల 15 లోగా ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఇప్పటికే టెండర్లను పిలిచింది. దాదాపు రూ 40 వేల కోట్ల విలువైన పనులు ప్రారంభిస్తోంది. కేంద్రం ఇప్పటికే అమరావతి ప్రత్యేక రైల్వే లైన్ కు ఆమోదం తెలిపింది. ఇప్పుడు అమరావతితో పాటుగా శ్రీకాకుళంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటు దిశగా కసరత్తు మొదలైంది.గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాలురాజధాని అమరావతి కేంద్రంగా గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయ ఏర్పాటు దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రెండు గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఒకటి అమరావతిలో.. మరొకటి శ్రీకాకుళం జిల్లాలో ఏర్పాటుచేయాలని ఆలోచన చేస్తోంది. ఇందు కోసం ప్రీ-ఫీజిబిలిటీని పరిశీలించేందుకు సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాల నివేదిక (టీఈఎఫ్ఆర్) రూపొందించేందుకు కన్సల్టెంట్ల నియామకానికి ఏపీ విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ (ఏపీఏడీసీ) టెండర్లను ఆహ్వానించింది. ఆన్‌లైన్‌లో టెండర్ల దాఖలుకు ఈ నెల



21 వరకు గడువు ఇచ్చింది. ఈ నెల 24న సాంకేతిక బిడ్‌లు, 27న ఫైనాన్షియల్ బిడ్‌లు తెరవనుంది. అమరావతి అంతర్జా తీయ విమానాశ్రయం ఏర్పాటుకు ఏ ప్రాంతం అనుకూలమో కూడా కన్సల్టెన్సీ సంస్థే సూచించాలని నిబంధనల్లో పేర్కొంది.ఏ విధానంలో వెళ్లాలిశ్రీకాకుళం జిల్లాలో సముద్ర తీరానికి సమీపంలో నిర్మించనున్నట్లు ఏపీఏడీసీ వివరించింది. తాజా మార్గదర్శకాలకు అనుగుణంగా విమానాశ్రయాల నిర్మాణానికి కాన్సెప్ట్ మాస్టర్‌ప్లాన్, ఫైనాన్షియల్ మోడల్, ప్రాజెక్ట్ స్ట్రక్చర్లను రెడీ చేయాలని తెలిపింది. ఒక్కో విమానాశ్రయ నిర్మాణానికి అయ్యే ఖర్చు ఎంత.. ఎన్ని దశల్లో వీటిని చేపట్టాలనేది సూచించాలని స్పష్టం చేసింది. అదే విధంగా ప్రభుత్వ - ప్రైవేట్ భాగస్వామ్యం, జాయింట్ వెంచర్ వంటి విధానాల్లో దేనిని అనుసరిస్తే ప్రయోజనం ఉంటుందో సూచించాలని పేర్కొంది. ఈ రెండు ప్రాంతాల్లో విమానాశ్రయాల ఏర్పాటు ద్వారా రాష్ట్రానికి వచ్చే ఆదాయం ..అంచనాలను సిద్ధం చేయాలని సూచించింది.మాస్టర్ ప్లాన్‌విమానాశ్రయాలకు రాష్ట్రంలో భవిష్యత్ లో ఉండే డిమాండ్.. ఏయిర్ ట్రాఫిక్ వృద్ధి ఎలా ఉంటుం దనే అంశాలనూ శోధించాలని స్పష్టం చేసింది. ప్రభుత్వం నుంచి అందించాల్సిన ప్రోత్సాహ కాల పైన సూచనలు చేయాలని నిర్దేశించింది. విమానాశ్రయాలకు చేరుకునేందుకు అభివృద్ధి చేయా ల్సిన రవాణా మార్గాలపైనా కన్సల్టెన్సీ సంస్థలు రిపోర్ట్ ఇవ్వాలని సూచించింది. రాబోయే 35 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కాన్సెప్ట్ మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని వివరించింది. ఏపీఏ డీసీ పేర్కొన్న అంశాల మేరకు నివేదికలు వచ్చిన తరువాత అమరావతి, శ్రీకాకుళంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటు పైన తదుపరి

# ఘనంగా జిల్లా ఎస్పీ గౌష్ ఆలం కి వీడ్కోలు కార్యక్రమం

- హెడ్ క్వార్టర్స్ నందు ప్రత్యేకంగా విధాయి పరేడ్ నిర్వహణ.
- గజమాలలతో సత్కరించి, పోలీసు అధికారులు వాహనం లాగి వీడ్కోలు.
- ఆనందం, దుఃఖం అన్ని భావాలతో జిల్లాను వీడుతున్నానని తెలిపిన జిల్లా ఎస్పీ.
- ఆదిలాబాద్ నుండి బదిలీపై వెళ్లనున్న జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్.
- సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసిన జిల్లా ఎస్పీ.





**ఆదిలాబాద్ మార్చి 09 (రిపబ్లిక్ న్యూస్):-** బదిలీలు సర్వసాధారణమని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ తెలిపారు. జిల్లా హెడ్ క్వార్టర్స్ నందు బదిలీ అయిన ఎస్పీ గారికి విధాయి పరేడ్ నిర్వహించి పోలీసుల గౌరవ వందనాలు సమర్పించి, గజ మాలలతో సత్కరించి వాహనంలో జిల్లా ఎస్పీ గారిని హెడ్ క్వార్టర్స్ గేట్ వరకు జిల్లా పోలీసు అధికారులందరూ సిబ్బంది తో సహ ఏర్పాటు చేసిన తాడును లాగి సాదరంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో చేసిన సేవలు మరువలేనివని సిబ్బందిని విడి పోవడం బాధాకరమని తెలియజేశారు. 14 నెలలపాటు చేసిన సేవలు జిల్లా పోలీసుల తో తన అనుబంధాన్ని పంచుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా పోలీసు సిబ్బందికి మరియు డిపిఓ సిబ్బందికి పోలీసు అధికారులకు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా నందు జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపణంలో జిల్లాలో గంజాయి మరియు మాదకద్రవ్యాలను నిర్మూలనలో ప్రత్యేకంగా కీలక పాత్ర పోషించారు. అదేవిధంగా శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం కష్టపడుతూ పార్లమెంటు ఎన్నికలను మరియు గణపతి దుర్గాదేవి రంజాన్ పండుగలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను చోటు చేసుకోకుండా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. విపత్తుల



సమయంలో ఆపత్కాల సమయంలో జిల్లా స్థాయిలో మొదటిసారిగా 20 మంది పోలీసు సిబ్బందితో డిజాస్టర్ రెస్పాన్స్ ను స్థాపించి తనదైన ముద్రను ఆదిలాబాద్ జిల్లా లో ప్రారంభించారు. వరదలు, భూకంపాలు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎన్ డి ఆర్ ఎఫ్ మరియు ఎస్ డి ఆర్ ఎఫ్ వచ్చే సమయంలో జిల్లాలో సత్వరమే స్పందించి ప్రాణ నష్టం ఆస్తి నష్టం సంభవించకుండా ఈ డిడిఆర్ఎఫ్ బృందం పనిచేస్తుంది. అదేవిధంగా ఆదివాసీలకై ప్రత్యేకంగా మారుమూల గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య సదుపాయాన్ని చేరువ చేశారు మరియు శీతాకాల సమయంలో నిరుపేదలైన ఆదివాసులకు రెండు వేల బ్లాంకెట్లను పంపిణీ చేసి సహాయపడటం జరిగింది. పోలీసులు మీకోసం లో భాగంగా ఆదివాసి యువత క్రీడా లలో మరియు చదువులో ఆసక్తిని పెంపొందించడానికి పుస్తకాలను మరియు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేసి ప్రత్యేకంగా జిల్లా వ్యాప్తంగా వాలీబాల్ టోర్నమెంట్లు నిర్వహించి వారిలో ఉన్న క్రీడా స్ఫూర్తిని పెంపొందించారు. సిబ్బందితో నిరంతరం సమీక్ష సమావేశాలను ఏర్పాటు చేసి పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడుతూ సిబ్బందికి మార్గదర్శనం చేస్తూ ఉన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసిన సందర్భంగా జాతీయ ఎన్నికల సంఘం తరపున వచ్చిన ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సిబ్బందికి మునుపెన్నడూ లేనటువంటి సౌకర్యాలను కల్పిస్తూ సిబ్బంది పనితనాన్ని మెరుగుపరిచేలా తరదైన ముద్రను జిల్లాలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, పోతారం శ్రీనివాస్, సిహెచ్ నాగేందర్, హసీబుల్ల, సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభం

**విజేతలు రాష్ట్రస్థాయి పోటీలో జిల్లా జట్టులో పాల్గొంటారు - చదరంగం ఏకాగ్రతను పెంచుతుంది: డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాల మార్చి 9 (రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో,జిల్లా చదరంగం సంఘం కార్యదర్శి రామ సుబ్బా రెడ్డి నిర్వహణలో ఆదివారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో 17 సంవత్సరాల లోపు బాల బాలికల జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, రామకృష్ణ పీజీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రగతి రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ



జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభిస్తున్న డాక్టర్ రవి కృష్ణ, ప్రగతి రెడ్డి .

చదరంగం క్రీడ ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు అధికమవుతాయని అన్నారు. ప్రిన్సిపల్ సుబ్బయ్య మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పిల్లలలో దుష్ప్రభావం చూపుతున్నదని, దాని నుంచి పిల్లల దృష్టి క్రీడలపై ఉండేలా చేస్తే పిల్లల మేధో వికాసం జరుగుతుందన్నారు. ప్రగతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు,కళలు వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. నిజాముద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో పాల్గొంటే క్రమశిక్షణ కూడా అలవడుతుందని అన్నారు. డాక్టర్ రవికృష్ణ,ప్రగతి రెడ్డి చదరంగం బోర్డుపై పావులు కదిలించి పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి మామిళ్ళ నాగరాజు, నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, ఆర్బిటర్ సుజాత, చెస్ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ కళ్యాణ చక్రవర్తి,వ్యాయామ ఉపాధ్యాయులు ఓబులేసు,శివుడు, వందమంది క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఆదిలాబాద్ జిల్లా బోథ్ మార్చి 09 (రిపబ్లిక్ న్యూస్):-** బోథ్ మండల కేంద్రంలోని ప్రగతి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 2004-05 లలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం సాయి కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా జరిగింది. 5 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదివిన విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత ఒకచోట కలుసుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది. ఆత్మీయ పలకరింపులు, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఒకరినొకరి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతోనే తాము ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. ఇక నుండి టచ్ లో ఉండాలంటూ పోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు ఆనాటి మధుర జ్ఞాపకాలను తమ సెల్ ఫోన్లలో బందించుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ బాబు. పాషా , కమలాకర్, సునీత, ఉమ, సుజాత, మంజుల, నాగజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## పాములపాడు మండలంలోని, భానుముక్కల గ్రామంలో

# కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ

**:-ఎం.సురేష్ కుమార్ రెడ్డి(ఆత్మకూరు రూరల్ సీఐ)**

**పాములపాడు మార్చి 9 రిపబ్లిక్ న్యూస్:-** ఈ దినము ఆత్మకూరు డి.ఎస్.పి-ఆర్.రామంజి నాయక్ ఉత్తర్వుల మేరకు ఆత్మకూరు రూరల్ సిఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు ల ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ మరియు సర్కిల్ పోలీస్ సిబ్బందితో కలిసి పాములపాడు మండలంలోని, భానుముక్కల గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు సిఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు లు మాట్లాడుతూ ఈ రోజు తెల్లవారుజామున పాములపాడు మండలంలోని,భానుముక్కల గ్రామము నందు ఇంతకు మునుపు ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన ముద్దాయిల ఇండ్లను, ట్రబుల్ మంగర్స్ ఇండ్లను తనిఖీలు చేయడం జరిగిందన్నారు.

ఈ తనిఖిలలో రికార్డులు లేని 11 ద్విచక్ర వాహనములను మరియు ఒక ఆటోను సీజ్ చేయడం జరిగిందన్నారు. అనంతరం గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆత్మకూరు రూరల్ సి.ఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్ఐ- కే.సురేష్ బాబు లు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాల్లో యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల కారణంగా తమ ఆప్తులను కోల్పోయి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని, ఆటోలు అధిక లోడుతో అతివేగంగా, అజాగ్రత్తగా వెళ్లవద్దని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని,









ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఓపెన్ డ్రింకింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. కొత్త "ఈ-చలానాలు" పై అవగాహన కలిగించి, ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్ట్ ధరించాలని, ఇన్సూరెన్సు కలిగి ఉండాలని, గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. యువత సెల్ ఫోన్ కు అడిక్ట్ అయ్యారని, సెల్ ఫోన్ ప్రభావం భవిష్యత్తును నాశనం చేస్తుందని చెప్పిన పెద్దల మాట విని, యువత చదువుపై శ్రద్ధ వహించి, బాగా చదువుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించి అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు.

బాలికలపై,మహిళలపై జరిగే వేధింపులను నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మినట్లైతే కేసులు నమోదు చేసి రిమాండుకు తరలించడం జరుతుందని, ఏదేని సమాచారం ఉన్న పోలీసులకు తెలపాలని కోరారు.

అక్రమ సంబంధాలు ఇరువైపులా కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తాయని, భార్యాభర్తల బంధం గొప్పదని, అనవసరంగా కొంతమంది జీవితాలను పాడుచేసుకుంటున్నారని, మట్కా, ఆన్లైన్ గేమింగ్, పేకాటకు దూరంగా ఉండాలని, ఆన్లైన్ లో వచ్చే లింకులను, మెసేజ్ లను నమ్మి ఆన్లైన్ మోసాలకు గురికావద్దని, ఆన్లైన్ ఫ్రాడ్ జరిగిన వెంటనే 1930 కు కాల్ చేసి, తెలియజేయాలని సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రైటర్ ఎం.వి.రమణ, హెడ్ కానిస్టేబుల్ లు రామేశ్వరరావు, షేక్షావలి, కానిస్టేబుళ్లు టవేశ్వర్, జె.యాగంటి, శివ, పవన్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత రుణాల మాఫీ

**హైదరాబాద్ మార్చి 9 (రిపబ్లిక్ న్యూస్)**



చేనేత కార్మికుల రుణాల మాఫీ చేస్తూ నేతన్నలకు ప్రజాపాలన ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు లక్ష రూపాయలలోపు రుణాలు కలిగి ఉన్న చేనేత కార్మికుల రుణాలను మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు(జీవో నెం.56) జారీచేసింది. ఈ సందర్భంగా చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ చేనేత పరిశ్రమకు పునర్జీవం కోసం ప్రభుత్వం ప్రయత్నాలు చేపట్టిందని, అందులో భాగంగా తొలిదశలో నేతన్నలకు ఉన్న లక్ష లోపు రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో చిన్నచూపుకు గురైన చేనేత రంగాన్ని ఏడాది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి గాడిలో పెట్టేందుకు అనేకమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. చేనేత ఉత్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేయడం ద్వారా నేతన్నలకు నిరంతర ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని,దీంతో వారి జీవనోపాధి మెరుగుపడడమే కాకుండా చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ నిర్ణయం దోహదం చేస్తుందన్నారు. చేనేత రంగంలో వస్తున్న సాంకేతిక అంశాలను ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ చేసుకునేవిధంగా కొండ లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ సంస్థను ఏర్పాటుచేసుకోవడంతో పాటు వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లాలో యార్న్ డిపో స్థాపించి వాటికి రూ.50 కోట్ల కార్పస్ ఫండ్ మంజూరు చేసిన విషయాన్ని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణ చేనేత అభయహస్త పథకం అమలుచేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నేతన్న చేయూత పథకం ద్వారా రూ,290.09 కోట్లతో 36,133 మంది చేనేత కార్మికులకు లబ్ధి చేకూర్చామని, టెస్కో సంస్థకు రూ.494.48 కోట్లు విడుదల చేసి చేనేత సహకార సంఘాలు, ఎస్ఎస్ఐ, మాక్స్ సంస్థలకు పెండింగ్ చెల్లింపులు చేశామని మంత్రి వివరించారు.

# యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్న కర్నూలు పోలీసులు




కర్నూలు ప్రతినిధి మార్చి 0 9 (రిపబ్లిక్ న్యూస్): కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారి పై జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని పోలీసు అధికారులు హెచ్చరించారు. జిల్లాలోని ఆయా పాఠశాలలు, కళాశాలల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్నారు. ఈవ్ టీజింగ్ , ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన చేస్తున్నారు. జిల్లా ఎస్పీ బాధ్యతలు చేపట్టిన తర్వాత యాంటీ ఈవ్ టీజింగ్ ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో జిల్లా వ్యాప్తంగా ఈవ్ టీజింగ్ బీట్స్ ను కొత్తగా అమలులోకి తీసుకొచ్చారు. వివిధ కళాశాలలు, పాఠశాలల వద్ద ఈవ్ టీజింగ్ ను అరికట్టడం కోసం ప్రతి రోజు జిల్లా వ్యాప్తంగా 36 ఈవ్ టీజింగ్ బీట్స్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈవ్ టీజింగ్ ను అరికట్టేందుకు ప్రత్యేకంగా డ్రోన్ కెమెరాలను కూడా వినియోగిస్తున్నారు. ఇప్పటివరకు ఈవ్ టీజింగ్ పాల్పడే పై నిఘా ఉంచి 2,818 మందిని జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్లలలో, పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ బీట్స్ పోలీసులు కౌన్సిలింగ్ చేశారు.

# దివ్యాంగుల సాధికారత కోసం ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కృషి చేయాలి

**- రాష్ట్ర డిఈఎఫ్ అధ్యక్షులు బి సి నాగరాజు**




**మంత్రాలయం:: ప్రతినిధి మార్చి 9 (రిపబ్లిక్ న్యూస్):** ఆదివారం రాష్ట్ర దివ్యాంగుల సాధికారత ఫోరం డిఈఎఫ్ అధ్యక్షులు బి సి నాగరాజు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నిన్న మంత్రాలయం లోని జెడ్పీ హెచ్ఎస్ హైస్కూల్ ఆవరణలో నియోజకవర్గం స్థాయి దివ్యాంగుల సమావేశ సదస్సు ను నిర్వహించడం జరిగిందని ఈ సమావేశంలో దివ్యాంగుల సంక్షేమాభివృద్ధి కి పెద్ద పీట వేయాలని, ముఖ్యంగా బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ, బ్యాంకు కార్పొరేషన్ రుణాలు, ఇంటి పట్టాలు పంపిణీ మొదలైన మరిన్ని పథకాలను చేరువ చేసి అమలు చేయాలని, త్వరలోనే ఈ నియోజకవర్గంలో ప్రముఖ ప్రజాప్రతినిధులను, మఠం పీఠాధిపతి స్వామి వారిని కలిసి దివ్యాంగుల మహా సభ ను నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమానికి సంబంధించిన తేదీని ఖరారు చేస్తామని తెలిపారు. డిఈఎఫ్ హడ్హాక్ కమిటీ ని ఎన్నుకోవడం జరిగిందని మంత్రాలయం తాలుకా కన్వీనర్ గా తోవి హనుమంతు, మహిళా కన్వీనర్ గా రాములమ్మ, మంత్రాలయం మండల కన్వీనర్ దస్తగిరి, కో-కన్వీనర్స్ భీమేష్, విజయ్, సుధాకర్, పెద్దకడుబూరు మండల కన్వీనర్ గా ఎర్రిస్వామి, కో-కన్వీనర్స్ గా రమేష్, రాముడు, కోసిగి మండల కన్వీనర్ అనుమేష్, కో-కన్వీనర్స్ నర్సప్ప, కౌతాళం మండల కో-కన్వీనర్స్ కత్తి రామ్, సర్వభూషణం, నాగరాజు, ఈరమ్మ తదితరులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన దివ్యాంగులు, అలాగే డిఈఎఫ్ కార్యవర్గ నాయకులు చెన్నయ్య, నర్సింహులు, రాజశేఖర్ గౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రేపు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ



**కర్నూలు ప్రతినిధి మార్చి09(రిపబ్లిక్ న్యూస్)** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పరిధిలో ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే, తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం పొందగలరని సూచించారు. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. నగర పౌరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి...

**-జిల్లా అధ్యక్షుడు భవనాసి మహేష్.**



**వెలుగోడు మార్చి 9 రిపబ్లిక్ న్యూస్ :** వెలుగోడు పట్టణ ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రథమ అధ్యక్షులు భవనాసి మహేష్ అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్యులకు గ్రైండర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవనాసి వెంకటసుబ్బయ్య శెట్టి, వెంకమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టామన్నారు. జిల్లాలో ఇప్పటికే 35 గ్రైండర్లు,తోపుడు బండ్లు,చిరు వ్యాపారులకు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని గొడుగులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆర్యవైశ్యులకు తాను అన్నివేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చదువుకునే నిరుపేద ఆర్యవైశ్యులకు కూడా ఆర్థికంగా ఆదుకోవడం జరిగిందన్నారు. త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్ష విద్యార్థులకు రోజు ఒక స్కూలు ఎంపిక చేసుకొని మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తామన్నారు. అందరి సహకారంతో నిరుపేద ఆర్యవైశ్యులకు షష్టిపూర్తి కార్యక్రమాన్ని తన సొంత నిధులతో చేపట్టనున్నట్లు తెలిపారు.వెలుగోడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో మూడు గ్రైండర్లు,రెండు కుట్టు మిషన్లు,ఒక తోపుడు బండి పంపిణీ చేస్తున్నామన్నారు. అమ్మవారి శాలకు మహిళలు ప్రతి శుక్రవారం అధిక సంఖ్యలో పాల్గొంటే నా వంతుగా 11 మందికి ఒడిబియ్యం కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు బల్లాని వెంకట సత్యనారాయణ,లాలం నాగార్జున, నాగేళ్ల సుబ్రమణ్యం,శ్రీనివాసులు, వేణుగోపాల్,బొగ్గరపు లక్ష్మీనారాయణ,హరిబాబు,తాళ్లూరి సంజీవరాయ ప్రసాద్, లాలం మల్లికార్జున, తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# హంద్రీ, తుంగభద్ర నదుల పూడ్చివేత నిలిపివేయాలి

## తుంగభద్ర, హంద్రీ, కె.సి. కెనాల్ పరిరక్షణ కమిటీ డిమాండ్ !




**కర్నూలు ప్రతినిధి మార్చి0 9 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూల్ నగరం లోని హంద్రీ, తుంగ భద్ర నదులను పూడ్చివేసి, రోడ్ల నిర్మాణం, నగరాన్ని సుందరీకరణ పనులను నిలిపి వేయాలని హంద్రీ, కె. సి. కెనాల్ పరిరక్షణ కమిటీ కన్వీనర్ బస్తిపాడు రామ కృష్ణా రెడ్డి డిమాండ్ చేశారు. ఈ రోజు కమిటీ సభ్యులు కర్నూల్ నగరం లోని రాజ్ విహార్ వద్దగల హంద్రీ నదిలోనూ, నరసింహా రావు పేట, సంకల్ బాగ్ వీధి, రోజా వీదులందు తుంగభద్ర లో ను, నదిని పూడ్చివేస్తున్న ప్రాంతాలను కమిటీ సభ్యులు పరిశీలించారు. తుంగభద్ర నది లో దాదాపు మూడు వందల అడుగుల లోపలికి వ్యర్థ మట్టిని నింపి



పూడ్చివేస్తున్నారనీ, తక్షణమే ఈ పనులను నిలిపి వేసి, సరిహద్దులను నిర్ణయించాలని సభ్యులు డిమాండ్ చేశారు. తుంగ భద్ర, హంద్రీ నదులలో వ్యర్థ పదార్థాలు చేరి, కంప చెట్లు పెరిగిపోయాయని, వాటిని తక్షణమే శుభ్రం చేయాలనీ కోరారు. నదీ ప్రవాహాలను అడ్డగించడం వల్ల నదులకు వరదలు వచ్చే ప్రమాదం వుందని, గతంలో కర్నూల్ నగరం లోనూ, గత సెప్టెంబర్ లో విజయవాడ నగరంలో వచ్చిన వరదలు, నదీ ప్రవాహాలను అడ్డ గించడం వల్లే వచ్చాయని సభ్యులు గుర్తుచేశారు.
ఈ కార్యక్రమంలో హంద్రీ, కె.సి. కెనాల్ పరిరక్షణ కమిటీ సభ్యులు సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణా రెడ్డి, మనోహర మాణిక్యం, సుంకన్న, యోహాను, నాగన్న, రాయలసీమ విద్యా వంతుల వేదిక కో కన్వీనర్ రత్నం ఏసేపు, జన విజ్ఞాన వేదిక బాధ్యులు మన్సూర్ బాషా, నాగరాజు, అనిల్ పాల్గొన్నారు.

# చంద్రబాబు హయాంలో ఫిజురీబర్సమెంట్ నిర్వీర్యం

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి




**కర్నూలు ప్రతినిధి మార్చి0 9 (రిపబ్లిక్ న్యూస్)**
ఈ నెల 12వ తేదీన విద్యార్థులు, నిరుద్యోగుల కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరు బాటకు పిలుపునిచ్చిందిపేద విద్యార్దులకు చదువులకు ఇబ్బందులు లేకుండా ఫిజురీబర్సమెంట్ ను దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టారు.చంద్రబాబు హయాంలో ఫిజురీబర్సమెంట్ ను నిర్వీర్యం చేశారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో పేద విద్యార్థులకు విద్యా దివెన, వసతి దివెన, అమ్మ ఒడి ప్రవేశపెట్టారు.కూటమి ప్రభుత్వ బడ్జెట్ లో విద్యా దివెన, బైజుస్, ఫిజురీబర్సమెంట్ ఊసే లేదు.
ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మక మార్పులను వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చారు.
ప్రభుత్వ పాఠశాలల్లో సిబిఎస్ విధానాన్ని తీసుకొచ్చారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఒక్క పేజీ లో తెలుగు, మరో పేజిలో ఇంగ్లీష్ ను తీసుకొచ్చారు.భవిష్యత్ ఆలోచనలతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ట్యాబ్లలను తీసుకొచ్చారు.ట్యాబులపై కూటమి నేతలు విషప్రచారం చేశారు. టిడిపి మహిళ ఎమ్మెల్యే ప్రస్తావించడం చాలా దారుణంవిద్యా దివెన, మధ్యాహ్నం భోజనం లో లోపాలు, మెను లేకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందుతుందివైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో జగనన్న గొరుముద్దా పేరుతో మెను ఏర్పాటు చేసి భోజనం ఏర్పాటు చేశారు.నిరుద్యోగులను మోసం చేశారు. నిరుద్యోగ భృతి లేదు, 20 లక్షల ఉద్యోగాలు కల్పోస్తామని చెప్పి మోసం చేశారు.వాలంటీర్లు ను తొలగించి 2 లక్షల ఉద్యుగాలు తొలగించారు. మెగా డిఎస్సీ పేరుతో నిరుద్యోగులతో చెలగాటం ఆడుతున్నారు.
ప్రతి జనవరి జాబ్ క్యాలెండర్ అన్నారు నారా లోకేష్... ఉద్యోగాలు కల్పించకపోతే చోక్కా పట్టుకొమని నారా లోకేష్ ఉప్పుడు ఏమి చేస్తున్నారు .తల్లికి వందనం 15 వేలు అందిస్తామని ఇప్పటికీ వాటిపై స్పష్టత లేదు. తల్లికి వందనం వస్తుందని విద్యార్దుల తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు.
సూపర్ సిక్స్ హామిలను అమలు చేసేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ నెల 12 వ తేదీన నిరసన ర్యాలీ చేపట్టుతుంది.అసెంబ్లీలో ప్రశ్నించేవారు లేరని విచ్చలవిడిగా అపబ్దాలను కూటమి ప్రభుత్వం చెబుతుంది.కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడుస్తున్న ప్రజలకు ఏమి చేయడం లేదు. ఈ బడ్జెట్ లో విద్యా, వైద్య, నిరుద్యోగ భృతి కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము.
ఉచిత బస్సు ప్రయాణం పేరుతో జిల్లా కు పరిమితం చేస్తామని మహిళలను మభ్యపెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.మహిళలు విజయవాడ, అమరావతి, విశాఖ పట్నం చూడాలన్న మహిళలకు కూటమి ప్రభుత్వం మోండి చేయి చూపిస్తుంది.
ప్రజల తరపున పోరాటానికి తాము ఎప్పుడు సిద్దంగా ఉన్నామని , విద్యార్ది ,యువతకు మద్దత్తుగా యువత పోరుకు అందరు సహకరించాలని పిలుపునిచ్చిన ఎస్వీ మోహన్ రెడ్డి తెలిపారు

# వైద్య విద్యను పేద విద్యార్థులకు దూరం చేయకండి

- అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ.
- పీపీపీ మోడల్ దారుణం
- విద్యను వ్యాపారంగా మార్చొద్దు!
- తమిళనాడును చూడండి
- పూర్తి ప్రభుత్వ నిధులతో వైద్య కళాశాలలు!
- ప్రభుత్వ వైద్య కళాశాలల విక్రయానికి కాంగ్రెస్ వ్యతిరేకం.
- ప్రైవేటీకరణ వల్ల పేదలకి వైద్య విద్య అందనంత దూరం.
- ఆరోగ్య మంత్రిత్వశాఖకు కాంగ్రెస్ గట్టివాణి.
- ప్రజల ఆరోగ్యాన్ని వ్యాపారంగా మార్చే కుట్రను అడ్డుకోవాలి!
- లాభార్జన కోసం విద్యను తాకట్టు పెట్టడం అన్యాయం!



**పత్తికొండ:: ప్రతినిధి మార్చి 0 9 (రిపబ్లిక్ న్యూస్)**
పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ ప్రభుత్వ వైద్య విద్యను పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) మోడల్‌లోకి మార్చే దురుద్దేశపూరిత ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ వైద్య విద్య దేశవ్యాప్తంగా ఖ్యాతి సంపాదించిందని, ఇక్కడి ప్రభుత్వ వైద్య కళాశాలల ద్వారా అనేక మంది విజయవంతమైన వైద్యులు ప్రపంచవ్యాప్తంగా సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. అయితే, ప్రభుత్వ వైద్య కళాశాలలను కార్పొరేట్ల చేతికి అప్పగించే కుట్ర విద్యా ప్రమాణాలను పూర్తిగా నాశనం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లాలోని ఆదోనికి వైద్య కళాశాల అత్యవసరం కాగా, పత్తికొండ, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాలు అత్యంత వెనుకబడిన ప్రాంతాలు కావడంతో, ప్రభుత్వ నిధులతో కళాశాలను కొనసాగించడం కచ్చితంగా అవసరమని, అనుమతించిన కళాశాలను పీపీపీ మోడల్‌కు మార్చే కుట్ర ప్రజా వ్యతిరేకమైన నిర్ణయమని ఆక్షేపించారు. తమిళనాడు ప్రభుత్వం పూర్తిగా ప్రభుత్వ నిధులతోనే వైద్య కళాశాలలను నిర్వహిస్తూ మెరుగైన వైద్య విద్యను అందిస్తోందని, మన రాష్ట్రం కూడా ఆ విధానాన్ని అనుసరించాలని సూచించారు. అయితే, ప్రభుత్వ రంగంలో వైద్య విద్య సాధ్యం కాదని ఆరోగ్య మంత్రి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రభుత్వం భారీ బడ్జెట్ కేటాయింపులు ప్రవేశపెడుతూ విద్యపై ఆంక్షలు విధించడం తీవ్రంగా ఖండనీయమని పేర్కొన్నారు. కావున, పీపీపీ మోడల్‌ను తక్షణమే వెనక్కి తీసుకుని ప్రభుత్వ నిధులతోనే వైద్య కళాశాలలను కొనసాగించాలని పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ద్వారా గట్టిగా డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ నిర్ణయం రాష్ట్రానికి, భవిష్యత్ తరాలకు తీవ్రమైన ప్రమాదంగా మారనుందని, ఈ మేరకు ఆరోగ్య మంత్రికి సుదీర్ఘ లేఖ రాస్తున్నామని తెలిపారు. వైద్య విద్యను లాభార్జన మనుగడ కోసం బలిపశువుగా మార్చకూడదని, ప్రైవేటీకరణ ద్వారా పేద విద్యార్థులకు వైద్య విద్యను పూర్తిగా దూరం చేయడానికి చేసిన ఏ కుతంత్రాన్నైనా తీవ్రంగా ఎదిరిస్తామని హెచ్చరించారు.

# కరాటే శిక్షణ ఉపయోగకరం





కర్నూలు ప్రతినిధి మార్చి 0 9 (రిపబ్లిక్ న్యూస్) కరాటే శిక్షణ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని ప్రముఖ వైద్యులు డాక్టర్ గోపినాథ్‌రెడ్డి అన్నారు.అదివారం కర్నూలులోని జోహరారపురంలోని భవిత ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సుందరయ్య కరాటే స్కూల్ అధ్వర్యంలో శిక్షణ పొందుతున్నటువంటి విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ నిర్వహించారు సిఐటియూ నగర నాయకులు ఖలీల్ ఆద్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ వైద్యులు డాక్టర్ గోపినాథ్‌రెడ్డి,సిపిఎం జిల్లా కమిటి సభ్యులు విజయరామాంజనేయులు,స్కూల్ కరాస్పాండెంట్ బికె నరేంద్ర,యూనివర్సిల్ కరాటే మార్షల్ అర్ట్స్ వ్యవస్థాపకధ్యాక్షులు టి శ్రీనివాసులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువే కాకుండా క్రీడాల పోటిలపై అసక్తి పెంపొందించుకోవాలన్నారు.విద్యార్థులు కరాటే శిక్షణ ద్వారాశారీరక దృడత్వం ఏర్పడుతుందన్నారు.ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇక్కడ బెల్ట్ గ్రేడింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో కూడా రాణించాలని వారు అభిప్రాయం వ్యక్తంచేశారు.అనంతరం విద్యార్తులకు బెల్టులు సర్టిఫికెట్లను ముఖ్య అతిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే స్కూల్ ప్రిన్సిపాల్ సుదాకర్,సిఐటియూ నగర నాయకులు సి నాగరాజు,కెవిపిఎస్ నగర ఆధ్యక్షులు అర్ రమణ,సిఐటియూ నగర నాయకులు మాసుమ్,డి.తిప్పన్న,మద్దిలేటి,అబ్దుల్లా,మాబాష,నాగ రాజు,యోబు,మైబు తదితరులుపాల్గొన్నారు.

# మహిళామణులకు జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు



**కర్నూలు ప్రతినిధి మార్చి0 9 (రిపబ్లిక్ న్యూస్)** తొలిసారిగా ఉచిత ప్రసూతి సంరక్షణ అవగాహన అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని మహిళామణులకు కర్నూలు జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ సిఇఒ డాక్టర్ చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలియచేశారు.శనివారం కర్నూలు జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా తొలిసారిగా ఉచిత ప్రసూతి సంరక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి 200మంది గర్భిణీ స్త్రీలు హాజరయ్యారు.ప్రముఖ యోగా కోచ్ అనుసుయ గర్భిణీ స్త్రీల కోసం యోగా సెషన్ నిర్వహించారు. డాక్టర్ లు యోగా సెషన్,బర్త్ ప్రాసెస్,బ్రెచ్ ఫీడింగ్ అవేర్నెస్,అవేర్నెస్ ఆన్ పెయిన్ లెస్ లబోరు గురించి అవగాహనా కల్పించారు.అనంతరం సిఇఒ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో మహిళామణుల సౌకార్యార్థం తొలిసారిగా ఉచిత ప్రసూతి సంరక్షణ అవగాహన కార్యక్రమం ప్రారంభించిన్నట్లు చెప్పారు.ఇకపై కర్నూలు మహిళల సంక్షేమం కోసం కామినేని ఆసుపత్రి మరిన్ని కార్యక్రమాలను నిర్వహించబోతున్నట్లు పేర్కొన్నారు. ప్రఖ్యాత గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రుతి మాట్లాడుతూ జెమ్‌కేర్ కామినేని ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల సంక్షేమం కోసం ప్రతి నెల రెండవ శనివారం ఎటువంటి రుసుము లేకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు.కావున గర్భిణీ స్త్రీలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డా.శృతి, అనస్థీషియాలజిస్ట్ లు డాక్టర్ ఆదిత్య, డా.మాధవి,డా.హిమబిందు, పిల్లల వైద్య నిపుణులు డా.గౌరవ్, డా.భరత్ రెడ్డి,ఎండి సిఈఒ డా.చంద్రశేఖర్,జనరల్ సర్జన్ డా.బాలమురళీకృష్ణ, ఆర్థో సర్జన్ డా.రవిబాబు, హృద్రోగ నిపుణులు డా.రాఘవేంద్ర చెరుకూరి,అత్యవసర విభాగం డాక్టర్ రామమోహన్ రెడ్డి,చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ గణేష్, డిప్యూటీ జనరల్ మేనేజర్ నదీమ్, కార్యకలాపాలు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డాక్టర్ కీన్ కౌల్,తదితరులు పాల్గున్నారు.

# చేనేత కార్మికులకు రాష్ట్ర బడ్జెట్లో 2000 కోట్లు కేటాయించాలి

### చేనేత కార్మిక సంఘం డిమాండ్




కర్నూలు ప్రతినిధి మార్చి 9 (రిపబ్లిక్ న్యూస్) చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సి ఆర్ భవన్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు చేనేత కార్మిక నాయకులు కార్మికులు అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించి కలెక్టర్ ఆఫీస్ ముందు గాంధీ విగ్రహం దగ్గర చేనేత కార్మిక సంఘం నాయకుడు మాధవ స్వామి అధ్యక్షతన కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా జరిగినది ఈ ధర్నా కార్యక్రమానికి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చేనేత కార్మికులకు ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకోవాలని ఎన్నికల ముందు చేనేత కార్మికులకు 200 వరకు కరెంటు యూనిట్లు ఉచితంగా ఇస్తామని చేనేత వస్త్రాలపై జీఎస్టీ ని తొలగిస్తామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మొన్న ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో చేనేత కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని రాష్ట్ర బడ్జెట్లో సవరణ చేసి చేనేత కార్మికులకు 2000 కోట్లు రాష్ట్ర బడ్జెట్లో కేటాయించాలని తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం చేనేత కార్మికులకు 200 వరకు కరెంటు ఉచిత విద్యుత్ ఇవ్వాలని సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని దాని ద్వారా ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ రామాంజనేయులు గారు మద్దతు తెలియజేశారు ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య కడుపు కన్నయ్య లక్ష్మి కట్ట హేమ సుందర్రావు సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# కర్నూల్ జిల్లా లాక్రోస్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక




కర్నూలు ప్రతినిధి మార్చి 09 (రిపబ్లిక్ న్యూస్) కర్నూల్ టౌన్ లోని ఆదర్శ పాఠశాలలో ఆదివారం సాయంత్రం కర్నూలు జిల్లా లాక్రోస్ అసోసియేషన్ ఎన్నికల అధికారి జ్యోతి రాణి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో నూతన అధ్యక్షుడిగా డాక్టర్ బి.హరికిషన్, కార్యదర్శిగా ఎన్. వజ్రరాజు, కోశాధికారిగా ఎం. భరత్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బి.ఎస్. ప్రవీణ్ కుమార్, ఆర్గనైజ్ సెక్రెటరీగా కే. శివ, జాయింట్ కార్యదర్శిలు బి. హుస్సేన్ సాబ్, టి. లావణ్య ఈసీ మెంబర్లుగా కె. నబి రసూల్, దివాన్ సాహెబ్, టి. మధు కృష్ణ, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కమిటీ నూతన ఎన్నికైన ఆధ్వర్యంలో 2025 నుండి 2029 వరకు సభ్యులుగా వ్యవహరిస్తారు. రాబోయే సంవత్సరంలో రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి కోచింగ్ క్యాంపు లను జిల్లా నలుమూలలో నిర్వహిస్తామని నూతన అధ్యక్షులు డాక్టర్ బి హరి కిషన్ తెలిపారు. కార్యదర్శి వజ్రరాజు మాట్లాడుతూ మన కర్నూలు జిల్లా నుంచి డి.బెలగల్ కు చెందిన బి.హుస్సేన్ సాబ్, గోనెగండ్ల మండలం నుండి కీర్తి అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన్న క్రీడాకారులను సన్మానించారు. వీరు కర్నూలు జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చినందుకు కర్నూలు జిల్లా లాక్రోస్ అసోసియేషన్ తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్ర లాక్రోస్ అసోసియేషన్ అబ్జర్వర్ గా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సురేంద్ర రెడ్డి మరియు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అబ్జర్వర్ ఎం. అవినాష్ జాయింట్ సెక్రెటరీ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ నుంచి హాజరయ్యారు. ఈ ఎన్నికలకు వివిధ మండలాల నుంచి 54 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరి, అమరేష్, మల్లికార్జున, శ్రీను, తదితరులు హాజరయ్యారు.

# పారిశుద్ధ్యంపై ఫిర్యాదులకు ఆస్కారం ఇవ్వొద్దు

### - నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు




**కర్నూలు ప్రతినిధి మార్చి 09 (రిపబ్లిక్ న్యూస్):** నగరంలో పారిశుద్ధ్య పనులకు సంబంధించి ఫిర్యాదులకు ఆస్కారం ఇవ్వొద్దని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన ధర్మపేట, స్టేడియం రహదారి, రాజ్ వీహార్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చేంత వరకు ఉండొద్దని, దృష్టికి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పూడికతీత పనులను రెండు వారాలకు ఒకసారి తప్పనిసరిగా ప్రతి ఇంటి వద్ద చేపట్టాలని, ఇందులో జాప్యం తగదని సూచించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య తనిఖీదారులు, పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

### -చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.




**కర్నూలు ప్రతినిధి మార్చి 0 9 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. జీవనోపాధికి వారు చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# రిటైర్డ్ ఉద్యోగులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ఇప్పించాలని మంత్రి కి వినతిపత్రం.



నంద్యాల మార్చి 9 (రిపబ్లిక్ న్యూస్) ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంపాయీస్ అసోసియేషన్ సుమారు 30-35 సం?ల పాటు అతి తక్కువ వేతనములతో సర్వీసు పూర్తి చేసుకొని, రిటైర్డ్ అయిన తర్వాత పి. యఫ్ పింఛన్ నుండి 2014 ముందు రిటైర్డ్ అయిన వారికి రూ.1000, రూ.1400, ఆ తర్వాత రిటైర్డ్ అయిన వారికి రూ. 2,000 వచ్చుచున్నది. ఈ పింఛన్ ఏ మాత్రము పెరుగుట లేదు. ఈ పింఛనుతో భార్యభర్తలిరు బ్రతుకుట చాలా కష్టంగా ఉన్నదని. ఈ వయస్సులో కొంతమంది పిల్లల ఆదరణ లేక చిన్న చిన్న పనులు చేసుకొన్నప్పటికి బ్రతుకుట భారముగా ఉన్నదని. రాష్ట్ర ప్రభుత్వము వృద్ధులకు ఇచ్చు సామాజిక పింఛను కొరకు ప్రయత్నించగా మా యొక్క ఆధార్ కార్డు నెంబరు కొట్టగానే ఉద్యోగి అని వచ్చుచున్నదని. అందువలన మాకు సామాజిక ఎన్టీఆర్ భరోసా పింఛను ఇచ్చుటకు నిరాకరించుచున్నారని. గత రాష్ట్ర ప్రభుత్వములో ఉన్న మంత్రులు ముఖ్యముగా రవాణాశాఖామాత్యులు మరియు శాసన సభాపతికి అనేకసార్లు మెమోరాండం ద్వారా విన్నవించుకొనుట జరిగినది. కాని మమ్మల్ని ఎవరూ పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ శేష ప్రజల ఆదరాభిమానము పొందిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్లో ఉన్న బడుగు బలహీన వర్గాలకు అనేక సౌకర్యాలను కల్పించుచున్నారని. కావున తమరు మా యందు దయవుంచి మా యొక్క హృదయ విదారకమైన పరిస్థితులను . వారి దృష్టికి తీసుకువెళ్ళి మాకు, రిటైర్డ్ ఉద్యోగస్తులకు కూడా వృద్ధులకు ఇచ్చు సామాజిక ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇప్పించవలసిందిగా రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈరోజు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు రిటైర్డ్ ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగస్తులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దీనికి మంత్రి ఫరూక్ స్పందిస్తూ ఈ విషయాన్ని రవాణా శాఖ మంత్రి దృష్టికి మరియు చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకుపోతామని సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఓబులేష్ , చంద్రమౌళి, పీఎం గౌడ్, రమణారెడ్డి, బేడ బుద్ధుడు తదితరులు పాల్గొన్నారు.

# కంగ్రాచ్యులేషన్స్ టీమిండియా

### : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా ఛాంపియన్ గా అవతరించడంతో సర్వత్రా అభినందనల వర్షం కురుస్తోంది. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025ని గెలుచుకున్నందుకు కంగ్రాచ్యులేషన్స్ టీమిండియా అంటూ సోషల్ మీడియాలో తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ టోర్నీ మొత్తం టీమిండియా ఆటతీరు అద్వితీయం అని అభివర్ణించారు. అన్ని రంగాల్లోనూ టీమిండియా నైపుణ్యం ప్రదర్శించిందని కొనియాడారు. టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా టైటిల్ సాధించడం జట్టు అంకితభావానికి, ప్రతిభకు గీటురాయి అని పవన్ పేర్కొన్నారు. మున్ముందు ఇదే రీతిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# మనమే చాంపియన్స్



భారత్ తీన్‌మార్. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని ముచ్చటగా మూడోసారి ముద్దాడింది. ఆదివారం దుబారులో జరిగిన టైటిల్ పోరులో న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన భారత్ 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. భారత స్పిన్నర్ల మాయతో తొలుత న్యూజిలాండ్ 251/7 పరుగులు చేయగా.. లక్ష్యాన్ని భారత్ 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. 2002, 2013 తర్వాత 2025లో చాంపియన్స్ ట్రోఫీని భారత్ సొంతం చేసుకుంది.

చాంపియన్స్ ట్రోఫీ వేటలో పుష్కర కాల నిరీక్షణకు తెరపడింది. 2013లో చివరగా టైటిల్ సాధించిన భారత్.. 2017లో ఫైనల్‌కు చేరినా ట్రోఫీకి అడుగు దూరంలోనే ఆగిపోయింది. 2025లో గ్రూప్ దశ నుంచి అజేయ రికార్డుతో దండయాత్ర చేసిన టీమ్ ఇండియా 12 ఏండ్ల తర్వాత చాంపియన్స్ ట్రోఫీని మళ్లీ సొంతం చేసుకుంది.

నవతెలంగాణ-దుబాయ్

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భారత్ చరిత్ర సృష్టించింది. అత్యధిక సార్లు ఈ టైటిల్‌ను సాధించిన జట్టుగా నిలిచింది. ఆదివారం దుబారులో జరిగిన టైటిల్ పోరులో న్యూజిలాండ్‌పై భారత్ ఘన విజయం సాధించింది. సవాల్‌తో కూడిన 252 పరుగుల లక్ష్యాన్ని భారత్ అలవోకగా ఛేదించింది. ఛేదనలో మొనగాడు విరాట్ కోహ్లి (1) నిరాశపరిచినా..

## చాంపియన్స్ ట్రోఫీకి మూడో ముద్దు

## చాంపియన్స్ ట్రోఫీ విజేత టీమ్ ఇండియా

## ఫైనల్లో న్యూజిలాండ్‌పై 4 వికెట్లతో గెలుపు

## ఛేదనలో రోహిత్ శర్మ, శ్రేయస్ మెరుపులు

ఛేదనలో కెప్టెన్ రోహిత్ శర్మ (76) దంచికొట్టాడు. పవర్‌ప్లేలోనే ఎదురుదాడి మొదలెట్టిన రోహిత్ శర్మ ఐదు ఫోర్లు, మూడు సిక్సర్లతో 41 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించాడు. శుభ్‌మన్ గిల్ (31, 50 బంతుల్లో 1 సిక్స్) రోహిత్‌కు చక్కటి సహకారం అందించాడు. ఓపెనర్ల మెరుపులతో తొలి వికెట్‌కు భారత్‌కు 105 పరుగులు జోడించింది. ఇక కివీస్‌కు కష్టమే అనుకున్న తరుణంలో వరుస వికెట్లు భారత్‌ను ఒత్తిడిలో పడేశాయి. విరాట్ కోహ్లి (1), శుభ్‌మన్, రోహిత్ శర్మలు 17 పరుగుల వ్యవధిలో పెవిలియన్‌కు చేరారు.

ఆదుకున్న శ్రేయస్‌కఠిన పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్ (48) మరోసారి అద్భుత ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. అక్షర్ పటేల్ (29)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పిన అయ్యర్.. భారత్‌ను గట్టెక్కించాడు. 2 ఫోర్లు, 2 సిక్సర్లు బాదిన అయ్యర్ 62 బంతుల్లో 48 పరుగులు చేశాడు. అర్థ సెంచరీ ముంగిట అయ్యర్ నిష్క్రమించినా.. కెఎల్ రాహుల్ (34 నాటౌట్), హార్దిక్ పాండ్య (18, 18 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), రవీంద్ర జడేజా (9 నాటౌట్, 6 బంతుల్లో 1 ఫోర్) లాంఛనం ముగించారు. కివీస్ స్పిన్నర్లు బ్రేస్‌వెల్, శాంట్నర్, రచిన్‌లు మెరిసినా.. కీలక పేసర్ మాట్ హెన్రీ లేకపోవటంతో భారత్‌పై ఒత్తిడి పెంచలేకపోయారు. 49 ఓవర్లలోనే 254 పరుగులు చేసిన భారత్ మూడోసారి చాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచింది.



## రోహిత్ దంచి కొట్టగా..




రోహిత్ శర్మ (76) అర్థ సెంచరీతో చెలరేగాడు. మిడిల్‌లో శ్రేయస్ అయ్యర్ (48, 62 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) అదరగొట్టగా.. కెఎల్ రాహుల్ (34 నాటౌట్, 33 బంతుల్లో 1 ఫోర్లు, 1 సిక్స్‌లు), అక్షర్ పటేల్ (29, 40 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) రాణించారు. బ్యాటర్లు సమిష్టిగా రాణించటంతో మరో 6 బంతులు ఉండగానే భారత్ లాంఛనం ముగించింది. అంతకుముందు స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్ (2/40), వరుణ్ చక్రవర్తి (2/45) మాయ చేయగా న్యూజిలాండ్ 50 ఓవర్లలో 251/7 పరుగులే చేసింది. డార్లీ మిచెల్ (63, 101 బంతుల్లో 3 ఫోర్లు), మైకల్ బ్రేస్‌వెల్ (53 నాటౌట్, 40 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్థ సెంచరీలతో మెరిశారు. గ్రూప్ దశలో భారత్ చేతిలో ఓడిన కివీస్‌కు అంతిమ పోరులోనూ భంగపాటు తప్పలేదు. 2021 ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో భారత్‌ను ఓడించిన న్యూజిలాండ్‌పై రోహిత్‌సేన దుబారులో ప్రతీకారం తీర్చుకుంది!.



## స్కోరు వివరాలు :

**న్యూజిలాండ్ ఇన్నింగ్స్ :** విల్ యంగ్ (ఎల్బీ) వరుణ్ 15, రచిన్ రవీంద్ర (బి) కుల్దీప్ 37, కేన్ విలియమ్సన్ (సి,బి) కుల్దీప్ 11, డార్లీ మిచెల్ (సి) రోహిత్ (బి) షమి 63, టామ్ లేథమ్ (ఎల్బీ) జడేజా 14, గ్లెన్ ఫిలిప్స్ (బి) వరుణ్ 34, మైకల్ బ్రేస్‌వెల్ నాటౌట్ 53, మిచెల్ శాంట్నర్ (రనౌట్) 8, నాథన్ స్మిత్ నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు :18, మొత్తం : (50 ఓవర్లలో 7 వికెట్లకు) 251.

వికెట్ల పతనం : 1-57, 2-69, 3-75, 4-108, 5-165, 6-211, 7-239.

బౌలింగ్ : మహ్మద్ షమి 9-0-74-1, హార్దిక్ పాండ్య 3-0-30-0, వరుణ్ చక్రవర్తి 10-0-45-2, కుల్దీప్ యాదవ్ 10-0-40-2, అక్షర్ పటేల్ 8-0-29-0, రవీంద్ర జడేజా 10-0-30-1.

**భారత్ ఇన్నింగ్స్ :** రోహిత్ శర్మ (స్టంప్డ్) లేథమ్ (బి) రచిన్ 76, శుభ్‌మన్ గిల్ (సి) ఫిలిప్స్ (బి) శాంట్నర్ 31, విరాట్ కోహ్లి (ఎల్బీ) బ్రేస్‌వెల్ 1, శ్రేయస్ అయ్యర్ (సి) రచిన్ (బి) శాంట్నర్ 48, అక్షర్ పటేల్ (సి) ఓరౌర్క్ (బి) బ్రేస్‌వెల్ 29, కెఎల్ రాహుల్ 34 నాటౌట్, హార్దిక్ పాండ్య (సి,బి) జెమీసన్ 19, రవీంద్ర జడేజా నాటౌట్ 9, ఎక్స్‌ట్రాలు : 8, మొత్తం : (49 ఓవర్లలో 6 వికెట్లకు) 254.

వికెట్ల పతనం : 1-105, 2-106, 3-122, 4-183, 5-203, 6-241.

బౌలింగ్ : కైల్ జెమీసన్ 5-0-24-1, విలియం ఓరౌర్క్ 7-0-56-0, నాథన్ స్మిత్ 2-0-22-0, మిచెల్ శాంట్నర్ 10-46-2, రచిన్ రవీంద్ర 10-1-47-1, మైకల్ బ్రేస్‌వెల్ 10-1-28-2, గ్లెన్ ఫిలిప్స్ 5-0-31-0.



## స్పిన్ మాయ

తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్‌ను భారత్ స్పిన్‌తో ఆడుకుంది. మిడిల్ (11-40) ఓవర్లలో ఏకంగా 30 ఓవర్ల పాటు స్పిన్నర్లను ప్రయోగించిన రోహిత్ శర్మ.. కివీస్ బ్యాటర్లకు ముకుతాడు వేశాడు. 180 బంతుల్లో 4 వికెట్లు కోల్పోయిన న్యూజిలాండ్ 104 పరుగులే చేసింది. వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాలు పిచ్ నుంచి లభించిన టర్న్‌తో బ్యాటర్లను తిప్పేశారు. కుల్దీప్ యాదవ్ వరుస ఓవర్లలో సెమీస్ సెంచరీ హీరోలు రచిన్ రవీంద్ర (37), కేన్ విలియమ్సన్ (11)ను అవుట్ చేసి కివీస్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. వరుణ్ పవర్ ప్లేలో విల్ యంగ్ (15), మిడిల్‌లో గ్లెన్ ఫిలిప్స్ (34)ను సాగనంపాడు. జడేజా సైతం లేథమ్ (14)ను మాయలో పడేశాడు. మిడిల్ ఓవర్లలో స్పిన్నర్లు అద్భుత ప్రదర్శన చేసి కివీస్‌ను కట్టడి చేశారు.

మెరిసిన డార్లీ, బ్రేస్‌వెల్‌టైటిల్ పోరులో న్యూజిలాండ్‌ను పవర్‌ప్లే, డెత్ ఓవర్ల పరుగులే రేసులో నిలిపాయి. ఓపెనర్ రచిన్ రవీంద్ర (37) ఆరంభంలో దూకుడుగా ఆడాడు. దీంతో తొలి పది ఓవర్లలో ఆ జట్టు 69 పరుగులు చేసింది. మిడిల్ ఓవర్లలో గ్లెన్ ఫిలిప్స్ (34) మెరువగా.. డార్లీ మిచెల్ (63) అర్థ సెంచరీతో ఆదుకున్నాడు. ఒక్కో పరుగు జోడించిన మిచెల్ కెరీర్‌లో నెమ్మదైన అర్థ సెంచరీ బాదాడు. స్పిన్‌ను ఎదుర్కొని 91 బంతుల్లో ఓ ఫోర్‌తో 50 పరుగుల మార్క్ చేరుకున్నాడు. 40 ఓవర్లలో 172/5తో కష్టాల్లో ఉన్న కివీస్‌ను ఆల్‌రౌండర్ మైకల్ బ్రేస్‌వెల్ (53 నాటౌట్) నిలబెట్టాడు. 3 ఫోర్లు, 2 సిక్సర్లతో చెలరేగిన బ్రేస్‌వెల్ డెత్ ఓవర్లలో కివీస్‌కు 79 పరుగులు అందించాడు. దీంతో ఆ జట్టు 50 ఓవర్లలో 251/7 పరుగుల మంచి స్కోరు చేయగల్గింది.



# మీ అంచనాలను అందుకోలేనుకుంటే నా సినిమా చూడొద్దు : నాని



నా 16ఏళ్ల సినీ కెరీర్‌లో 'దయ చేసి ఈ సినిమా చూడండి' అని నేనెప్పుడూ అడిగింది లేదు. కానీ, ఈ చిత్ర విషయంలో ఆ మాట అడుగుతున్నా. ఎందుకంటే ఇలాంటి మంచి సినిమాని ప్రేక్షకులెవరూ మిస్సవ్వకూడదని నా కోరిక. ఇది మీ అంచనాలను అందుకోలేదు అనిపిస్తే రెండు నెలల్లో విడుద కానున్న నా 'హిట్ 3'ని ఎవరూ చూడొద్దు అని నాని అన్నారు. ఆయన సమర్పణలో ప్రియదర్శి ప్రధాన పాత్ర నటించిన చిత్రం 'కోర్ట్: స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. రామ్ జగదీశ్ తెరకెక్కించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించారు. ఈ నెల 14న థియేటర్లలో విడుదల కానుంది. శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన ప్రీరిలీజ్ వేడుకలో ఈ చిత్ర ట్రైలర్‌ను నాని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకులు మోహనకృష్ణ ఇంద్రగంటి, నాగ్ అశ్విన్, ప్రశాంత్ వర్మ, శ్రీకాంత్ ఓదెల, శైలేశ్ కొలను, శౌర్యువ్ తదితరులు పాల్గొన్నారు. నాని మాట్లాడుతూ.. ఈ రోజుల్లో సినిమాల్లోకి దూరిపోయి.. అందులోని పాత్రలకు ఎమోషన్‌తో కనెక్ట్ అయిపోయి.. వాటితోపాటు నవ్వి, ఏడ్చి.. ఆ చిత్ర ప్రపంచం లోకి తీసుకెళ్లే కథలు బాగా తగ్గిపోయాయి. కానీ, అలాంటి అనుభూతిని 'కోర్ట్'తో నేను పొందగలిగా. ఇప్పుడా అనుభూతిని ప్రేక్షకులని పొందాలన్నది నా తాపత్రయం. ఎందుకంటే ఇలాంటి మంచి సినిమాని తెలుగు ప్రేక్షకులెవరూ మిస్సవ్వకూడదని నా కోరిక. అందుకే ఇంతగా బతిమలాడుతున్నా. సినిమా చూశాక ప్రతి ఒక్కరూ మంచి సినిమా చూశామనే గర్వంతో బయటకు వస్తారు. ఇది మీ అంచనాల్ని అందుకోలేదు అనిపిస్తే మరో రెండు నెలల్లో విడుదల కానున్న 'హిట్ 3'ని ఎవరూ చూడొద్దు. ఇంతకంటే బలంగా నేనేమీ చెప్పలేను. ఎందుకంటే దీనికన్నా 10రెట్లు ఎక్కువగా 'హిట్ 3'పై ఖర్చు పెట్టా. ఈ నెల 14 వరకే 'ఈ సినిమా చూడమని అందరికీ చెప్తా. ఆ తర్వాత నుంచి మీరే ఆ మాట ప్రతి ఒక్కరికీ చెప్తారు" అన్నారు.

## ఫుల్‌టైమ్ టాలీవుడ్‌కి జాన్వీకపూర్



రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా ఫ్యాన్స్ తలచుకుంటే ట్రెండింగ్‌కి కొదవా అన్నట్టుంది పరిస్థితి. నిన్నటి నుంచి ఏకధమ్ ట్రెండ్ అవుతూనే ఉన్నారు జాన్వీ కపూర్. ఇంతగా ట్రెండ్ కావడానికి బర్త్ డే సెలబ్రేషన్స్ మాత్రమే రీజనా.. అంటే.. అదేంటి గురూ అలా అంటున్నారు.. నెక్ట్స్ టాలీవుడ్‌ని ఏలేది ఆ అమ్మాయే అని అంటున్నారు ఫ్యాన్స్. చుట్టమల్లే చుట్టేసింది మన జాన్వీ కపూర్. మొన్న మొన్నటిదాకా బాలీవుడ్‌కే పరిమితమైనా.. ఏనాడూ ఆమెని పొరుగమ్మాయిలా చూడలేదు మనవాళ్లు. తెలుగు సినిమాలు చేసేయ్ అమ్మా అని బుజ్జగిస్తూనే ఉన్నారు. ఆ మాటలు విన్న శ్రీదేవి తనయ దేవరతో ఎంట్రీ ఇస్తే సినిమా బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకుంది. దేవరలో జాన్వీని చూసి మా తంగం అనుకున్నారంతా. దేవర సెకండ్ పార్టు కోసం ఆల్రెడీ 2026లో కాల్షీట్ కేటాయించేశారు ఈ బ్యూటీ. ఇప్పుడు మాత్రం రామ్‌చరణ్ సినిమా షూటింగ్‌తో యమా బిజీగా ఉన్నారు. ఈ సినిమా నుంచి వచ్చిన జాన్వీ లుక్ అదిరిందంటున్నారు అభిమానులు. ఆర్సీ 16 షూట్ కంప్లీట్ కాగానే అల్లు అర్జున్ - అట్లీ సినిమా యూనిట్‌తో జాయిన్ అవుతారట శ్రీదేవి తనయ. ఐకాన్ స్టార్ పక్కన అద్భుతమైన రోల్ కుదిరిందంటూ హ్యాపీగా ఉన్నారట జాన్వీ. డ్యాన్సుల్లో బన్నీని ఈక్వెల్ చేయడానికి ఇప్పటి నుంచే కాసింత స్పెషల్‌గా శ్రద్ధ పెడుతున్నారట. తెలుగులో ఒకటికి మూడు సినిమాలు చేతిలో ఉన్నాయి జాన్వీకి. ముగ్గురు లీడింగ్ హీరోల మూవీస్‌లో చేస్తున్నారు. సో, అడపాదడపా బాలీవుడ్ మూవీస్ చేసినా, ఫుల్ టైమ్ తెలుగుకే అలాట్ చేసేయాలని ఫిక్స్ అయిపోయినట్టున్నారు సిల్వర్‌స్క్రీన్ తంగం.

## రెండేళ్లు సినిమాలకు దూరం :కియారా అద్వానీ



కియారా అద్వానీ తల్లి కాబోతోంది. ఆమె ఇప్పుడు గర్భవతి. ఆమె, భర్త సిద్ధార్థ్ మల్హోత్రా ఇటీవలే సోషల్ మీడియా ద్వారా ఈ గుడ్ న్యూస్ ని షేర్ చేసుకున్నారు. రెండేళ్ల క్రితం పెళ్లి చేసుకున్న ఈ జంట ఇప్పుడు తల్లితండ్రులు కాబోతున్నారు. కియారా అద్వానీ చేతిలో చాలా సినిమాలు ఉన్నాయి. అయితే ఇప్పటికే సగం షూటింగ్ పూర్తి చేసుకున్న చిత్రాలు, దాదాపు షూటింగ్ పూర్తి అయిన సినిమాలు మినహాయిస్తే మిగతా సినిమాల నుంచి తప్పుకుంది. త్వరలోనే మొదలు కావాల్సిన డాన్ 3 సినిమాని వదులుకుంది. ఆమె స్థానంలో మరో హీరోయిన్ ని తీసుకోనున్నారు. కియారా అద్వానీ మరో రెండేళ్లు సినిమాలకు దూరంగా ఉంటుందట. బాబు లేదా పాప పుట్టిన తర్వాత కొంత విశ్రాంతి తీసుకుంటుందట. ఆ తర్వాత రీఎంట్రీ ఉంటుంది అని ఆమె టీం చెబుతోంది. కియారా భర్త సిద్ధార్థ్ మల్హోత్రా బాలీవుడ్‌లో హీరోగా కొంత గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ ఆమె భర్త కన్నా కియారానే హీరోయిన్‌గా పాపులర్.

## జటాధరలో సోనాక్షి సిన్హా



తెలుగు సినిమాల్లో నటించేందుకు బాలీవుడ్ తారలు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రియాంకా చోప్రా, అలియాభట్, దీపికా పదుకొణె, జాన్వీకపూర్, అనన్యపాండే వంటి భామలు ఇప్పటికే తెలుగు సినిమాల్లో నటించి అలరించారు. ఇప్పుడు వీరి జాబితాలో సోనాక్షి సిన్హా చేరారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌లతో బీటౌన్‌లో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు సోనాక్షి. ఇటీవల 'హీరామండి'తో అల రించిన ఆమె టాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమయ్యారు. సుధీర్‌బాబు హీరోగా నటిస్తోన్న 'జటాధర'తో ఆమె తెలుగులోకి అడుగుపెడుతున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం శనివారం పోస్టర్ విడుదల చేసింది. ప్రస్తుతం ఇది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. పాన్ ఇండియా సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రేరణ అరోరా సమర్పణలో సుధీర్‌బాబు ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమవుతోంది. 'శాస్త్రీయ, పౌరాణిక అంశాల మేళవింపుతో ఈ కథను రాశారు. ఈ రెండు జానర్స్‌కు చెందిన ప్రపంచాల్ని వెండితెరపై చూస్తున్నప్పుడు ప్రేక్షకులు ఓ సరికొత్త అనుభూతి పొందుతారని సుధీర్‌బాబు తెలిపారు.

# ఆ రోజులు గుర్తొస్తే ఇప్పటికీ బాధేస్తుంది: చిరంజీవి

మహిళా దినోత్సవ సందర్భంగా మెగా ఫ్యామిలీ నుంచి మెగా ఉమెన్స్ పేరుతో ఓ స్పెషల్ ఇంటర్వ్యూ రిలీజైంది. ఈ ఇంటర్వ్యూలో తల్లి అంజనాదేవి, సోదరీమణులు, తమ్ముడు నాగబాబుతో కలిసి పాల్గొన్నారు మెగాస్టార్ చిరంజీవి. ఎంతో సరదాగా సాగిన ఈ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను బయటపెట్టింది మెగా ఫ్యామిలీ.

తన ఫ్యామిలీలో అందరికంటే తానే ఎక్కువ చలాకీగా ఉండేవాడినని చెప్పిన చిరూ, తనకు మూడేళ్ల వయసున్నప్పుడు ఆడుకోవడానికి రోడ్డు మీదకు వెళ్లిపోయి, తిరిగి ఎటు రావాలో అర్థం కాక రోడ్డు మీద ఏడ్చుకుంటూ కూర్చున్నానని, అక్కడున్న ఒకతను తనను చూసి కొలిమిలోకి తీసుకెళ్లి తన ఇంటికి కబురు పంపారని, తన తల్లి వచ్చేసరికి మొత్తం ఒళ్లంతా మసి పూసుకుని ఉండటంతో ఆమె గుర్తు పట్టలేకపోయి, వీడు మా అబ్బాయి కాదని వెళ్లిపోబోతూ డౌట్ తో వెనక్కి తిరిగి చూసి తనను గుర్తుపట్టి ఇంటికి తీసుకెళ్లి తనను తాళ్లతో కట్టేసిందని ఆ రోజుల్ని గుర్తు చేసుకున్నారు చిరూ. ఇప్పుడైతే తాము ఐదుగురుమే కానీ తన తల్లికి మరో ముగ్గురు బిడ్డలు ఉండేవారని, చిన్న వయసులోనే వాళ్లు చనిపోయారని, తమ తండ్రి ఉద్యోగంలో బిజీగా ఉంటే ఇంట్లో అన్ని పనులు తన తల్లే చక్కబెట్టుకునేదని, అప్పటినుంచే తల్లికి అన్ని పనుల్లో హెల్ప్ చేస్తూ ఉండేవాడినని చిరూ తెలిపారు. తాను ఆరో తరగతిలో ఉన్నప్పుడు తన సోదరి రమ అనారోగ్యానికి గురైందని, తల్లి, తాను కలిసి హాస్పిటల్ కు తీసుకెళ్తే రెండ్రోజులకు తను చనిపోయిందని, చేతుల్లో తనను ఇంటికి తీసుకెళ్లి, ఇరుగుపొరుగు సాయంతో అన్ని కార్యక్రమాలు పూర్తిచేశామని, తమ తండ్రి వచ్చేసరికి అంతా అయిపోయిందని, జీవితంలో ఆ క్షణాల్ని మర్చిపోలేనని, ఇప్పటికీ ఆ సంఘటన గుర్తొస్తే బాధేస్తుందని చిరూ అన్నారు. తన తండ్రి గురించి కూడా ఈ ఇంటర్వ్యూలో చిరూ గుర్తు చేసుకున్నారు. చిన్నప్పటి నుంచి



తండ్రి తమకు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చారని, సినిమాల్లోకి వెళ్తా అని చెప్పినప్పుడు ఆయన భయపడ్డారు తప్పించి ఎప్పుడూ వద్దనలేదని, షూటింగ్స్ లో అలసిపోయి ఇంటికొచ్చినప్పుడు అమ్మలా తనను చేరదీస్తూ తనకు సపోర్ట్ గా ఉండేవారని చిరూ వెల్లడించారు. అయితే ఓసారి గూండా సినిమా షూటింగ్ కోసం ట్రైన్ సీక్వెన్స్ చేస్తున్నప్పుడు ఎందుకిలాంటివి చేస్తుంటావ్ అని తనపై కోప్పడ్డారని, ఏం కాదని తాను నచ్చజెప్పినప్పటికీ రేపు నీకొక కొడుకు పుట్టి, వాడు ఇలానే చేస్తే నా భయం నీకు అర్థమవుతుంది అనే వారని, మగధీర షూటింగ్ టైమ్ లో ఓ స్టంట్ చేస్తూ చరణ్ కిందపడినప్పుడు తన తండ్రి పడిన భయం అర్థమైందని చిరూ చెప్పారు. ఇదే ఇంటర్వ్యూలో చిరంజీవి తల్లి కుటుంబమంటే అందరూ కలిసి మెలసి ఉండటమేనని, అందరూ ఒకరికొకరు తోడుగా ఉంటే చూడ్డానికి ఎంతో బావుంటుందని, ఈ రోజుల్లో మనుషుల మధ్య ప్రేమలు తక్కువయ్యాయి అనిపిస్తుందని అన్నారు. తమ ఇంట్లో పిల్లలతోనే కాకుండా కోడళ్లతో కూడా తనకు మంచి అనుబంధముందని, చిరంజీవి భార్య సురేఖ తనకు కోడలు కాదు కూతురని అంజనాదేవి అన్నారు.

# మైత్రి వారి 'కిస్ కిస్ కిస్సిక్'

అల్లు అర్జున్ హీరోగా రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించిన 'పుష్ప 2' సినిమా గత ఏడాది డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. దాదాపు రూ.2000 కోట్ల వసూళ్లు రాబట్టిన పుష్ప 2 సినిమాలోని కిస్ కిస్ కిస్సిక్ సాంగ్ ఏ స్థాయిలో హిట్ అయిందో అందరికీ తెల్సిందే. దేశ వ్యాప్తంగా పాట ఇంకా కూడా ట్రెండ్ అవుతూనే ఉంది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించిన ఆ పాటకు మంచి స్పందన వచ్చింది. అంతే కాకుండా అల్లు అర్జున్, శ్రీలీల వేసిన డాన్స్ ఓ రేంజ్‌లో ఆకట్టుకుంది. కిస్సిక్ సాంగ్‌కి అంతర్జాతీయ స్థాయిలోనూ ఓ రేంజ్ రెస్పాన్స్ దక్కింది. ఇప్పుడు కిస్సిక్ సంగతి ఎందుకా అనుకుంటున్నారా... అసలు విషయం ఏంటంటే ఏదైనా పాట సూపర్ హిట్ అయినా, అందులోని పదాలు సూపర్ హిట్ అయినా ఆ లిరిక్స్‌ను సినిమా టైటిల్స్‌గా వినియోగించడం మనం చూస్తూనే ఉన్నాం. కిస్ కిస్ కిస్సిక్ అనే టైటిల్‌తో తెలుగు ప్రేక్షకుల ముందుకు ఒక సినిమా రాబోతుంది. బాలీవుడ్‌లో రూపొందిన 'పింటు కి పప్పీ' సినిమా ను తెలుగులో డబ్ చేయబోతున్నారు. గణేష్ ఆచార్య ఈ సినిమాకు ఒక నిర్మాతగా వ్యవహరించడం విశేషం. ఆయనతో మైత్రి మూవీ మేకర్స్‌కి ఉన్న సన్నిహిత్యం కారణంగానే తెలుగులో మైత్రి వారు ఈ సినిమాను విడుదల చేసేందుకు సిద్ధం అయ్యారు. హిందీలో యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన పింటు కి పప్పీ సినిమాను తెలుగులో భారీ ఎత్తున విడుదల చేసే విధంగా మైత్రి మూవీ మేకర్స్ ఏర్పాట్లు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో మైత్రి పంపిణీ నెట్‌వర్క్ బాగానే ఉంది. కనుక ఎక్కువ థియేటర్‌లలో సినిమాను విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. వీ2ఎస్ ఎంటర్‌టైన్‌మెంట్, గణేష్ ఆచార్య మీడియా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లు సంయుక్తంగా నిర్మించిన పింటు కి పప్పీ సినిమా ట్రైలర్‌కి మంచి స్పందన వచ్చింది. యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమాను రూపొందించారు. శివ్ హారే ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. హీరో ఎవరికి అయినా ముద్దు పెడితే వారికి వెంటనే పెళ్లి అవుతుంది. ఆ




పాయింట్ చుట్టూ కథను తిప్పుతూ దర్శకుడు శివ్ హారే వినోదాత్మకంగా సినిమాను రూపొందించారు. సినిమాలోని సీరియస్ ఎలిమెంట్స్ సైతం ఆకట్టుకునే విధంగా ఉంటాయని మేకర్స్ అంటున్నారు. ఈమధ్య కాలంలో పెద్ద నిర్మాణ సంస్థలు విడుదల చేస్తున్న డబ్బింగ్ సినిమాలకు మంచి స్పందన దక్కుతుంది. అందుకే ఈ సినిమాకు తెలుగు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన దక్కనుంది. మార్చి 21న ఈ సినిమాను తెలుగులో అత్యధిక స్క్రీన్స్‌లో విడుదల చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# ఇక బాదుడే బాదుడు

## వాహన దారులు ఇకపై పారా హుషార్

## కొత్త ట్రాఫిక్ రూల్స్ అమల్లోకి రానున్నాయి



**కర్నూలు బ్యూరో, మార్చి 9( రిపబ్లిక్ న్యూస్):** వాహనదారులు ఇక నుండి జాగ్రత్తగా ఉండకుంటే వేలకు వేలు అపరాధ రుసుం ట్రాఫిక్ పోలీసులకు చెల్లించాల్సిందే. లేకుంటే మీ వాహనం గోవిందా. ఏపీలో కొత్త ట్రాఫిక్ రూల్స్ అమలు చేస్తున్నారు. వాహనదారులపై ఇకపై బాదుడే బాదుడు అమలు కానుంది.

వాహనాదారులు ఇంక నుండి అన్ని నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. వాహనానికి సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు అన్ని పేపర్లు తప్పనిసరిగా ఉండాల్సిందే. ఏ ఒక్కటి లేకుండా ఉన్న నెత్తిన పిడుగు పడ్డట్టు అపరాధన రసుం వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

మార్చి 1 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయని ఏపీలోని ఆయా జిల్లాల ఎస్పీలు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేస్తున్నారు. దీంతో అన్ని అరకాలుగా రూల్స్ అమ్మలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

రహదారి ప్రమాదాలను నివారించే లక్ష్యంతో



మార్చి 1 నుంచి కేంద్ర మోటారు వాహన చట్టం అమల్లోకి రానుంది. రాష్ట్రంలో ఈ చట్టాన్ని పూర్తిగా అమలు చేయడానికి ప్రభుత్వం ఇప్పటికే సిద్ధంగా ఉంది. రవాణా శాఖ అధికారులతో పాటు, పోలీసు శాఖ కూడా మార్చి 1 నుంచి కొత్త జరిమానాలు విధించడానికి సిద్ధంగా ఉంది. నిబంధనలను ఉల్లంఘించే వాహనదారులపై విధించే జరిమానాలను పెంచినట్లు ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేస్తున్నారు.

ట్రాఫిక్ నిబంధనలు మారుతున్నందున, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని మరియు వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలను కలిగి





ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, కార్ల మాదిరిగానే వాహనదారులు సీటు బెల్టులు ధరించాలని, లేకుంటే భారీ జరిమానాలు విధించాల్సి ఉంటుందని వారు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ఈ జరిమానాలు చెల్లించాల్సి ఉంటుందని వారు హెచ్చరిస్తున్నారు. కాబట్టి, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని స్పష్టం చేస్తున్నారు.

### మైనర్ లు వాహనం నడిపితే 25,000 జరిమానా

తల్లిదండ్రులు వారి పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు అని ఒకవైపు ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నప్పటికీ చాలామంది తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇచ్చి బయటికి పంపిస్తున్నారు. వాళ్లు అతి వేగంగా బైకులు నడుపుతున్నారు. ఇది ఎన్నో ప్రమాదాలకు దారి తీస్తుంది ట్రాఫిక్ పోలీసుల మాటలను ఏమాత్రం లెక్క చేయడం లేదు. వాహనాలు పిల్లలు నడిపితే ఆ తల్లిదండ్రులకు ?3,000 జరిమానా లేదా 25వేల రూపాయలు జరీ మాన వేస్తామని పోలీస్ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కొత్తగా వచ్చిన చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని అంటున్నారు. పోలీసులు ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద అన్ని నిబంధనలు మైకులో చెప్తున్నప్పటికి వాహన యజమానులు నిబంధనలను పాటించకపోగా వారిలో ఎలాంటి మార్పు రావడం లేదు. పిల్లలకు వాహనాలు ఇచ్చి బయటకు పంపితే యాక్సిడెంట్లు జరుగుతాయి అన్న భయం కూడా వారికి లేదు. ట్రాఫిక్ పోలీసులు చేస్తున్న హెచ్చరికలు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం ఫ్యాషన్ గా తయారయింది. ఈ విధంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడకడం వల్ల ఎన్నో ప్రమాదాలు కూడా జరిగాయి



## అతి వేగంగా బైక్ నడిపితే భారీ జరిమానా



మార్కెట్ లోకి కొత్త కొత్త బైకులు వస్తున్నాయి. ఈ బైకులపై యువత అతి వేగంగా వెళుతూ ఇతర వాహనాలపై వెళ్లే వారిని భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. బైక్ అదుపు తప్పితే పక్క వాహనంపై వెళ్లే వారు కూడా ప్రమాదాలు గురి కావలసిన పరిస్థితి . సైలెన్సర్ లో తీసేసి ఎక్కువ శబ్దాలు చేస్తూ బైకులపై వెళ్తున్న యువకులకు ఇక చేదు అనుభవాలు ఎదురు చూడాల్సిందే. ఇకపై రోడ్లపై అతి వేగంగా బైక్ నడిపితే ఏకంగా ?10,000 అపరాధరుసం చెల్లించాల్సిందే. లేకుంటే బైక్ ను సీజ్ చేస్తారు. ఆకతాయలకు బుద్ధి చెప్పేందుకు పోలీసులు తీసుకుంటున్న చర్యలు వారిలో మార్పు తీసుకురావచ్చని భావిస్తున్నారు. బైక్ పై ముగ్గరు వ్యక్తులు ప్రయాణించిన ?1,000 జరిమానా విధిస్తారు.

### కొత్త అపరాధ రుసుం ఇలా

ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలలో కొత్త ట్రాఫిక్ రూల్స్ అమలు చేస్తే ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదార్లకు , సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వారు రూ. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే 5000, మొదటిసారి రూ. 2000, రెండోసారి రూ. 4000, వాహనానికి బీమా లేకుంటే రూ. 1500, పొల్యూషన్ సర్టిఫికెట్ లేకుంటే రూ. 1000. హెల్మెట్ ధరించకుండా బైక్ నడిపితే రూ. 1000, బైక్ వెనుక సీటుపై కూర్చున్న వ్యక్తికి హెల్మెట్ ధరించకపోతే రూ. 1000, మొదటిసారి రూ. 1500, అతివేగంగా వాహనం నడిపితే రూ. 1000, మొదటిసారి రూ. 1500, రెండోసారి రూ. 300, వాహన తనిఖీ అధికారులకు సహకరించని వాహన యజమానులకు రూ. 750, సీట్ బెల్ట్ ధరించని కారులో ప్రయాణీకులకు రూ. 1000, కారు డ్రైవర్ సీట్ బెల్ట్ ధరించకపోతే మరో రూ. 1000. దీంతో పాటు 1000, వాహన రిజిస్ట్రేషన్ లేకుంటే రూ. 2000, రూ. మొదటిసారి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుంటే 2000 రూపాయలు, రెండోసారి రూ. 5000, తొలిసారి రేసింగ్ వంటి కార్యకలాపాల్లో పాల్గొన్నందుకు రూ. 5000, రెండోసారి రూ. 10000, అతి వేగంతో వాహనం నడిపితే రూ. 10000, ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ముగ్గరు వ్యక్తులకు రూ. 1000 జరిమానా విధించనున్నారు. కొత్త నిబంధనలు అమ్ములకు వస్తే ట్రాఫిక్ నిబంధనలో మార్పురానిమి కాకుండా ప్రజల్లో ఉన్న నిర్లక్ష్య భావం కూడా కొండ మీద తొలిగిపోవచ్చని వాహన దారుల్లో కూడా మార్పు వస్తుందని భావిస్తున్నారు.

---

# ప్రకృతి తో స్నేహంచేసి జీవవైవిధ్యాన్ని కాపాడుదాం.

## ప్రకృతి ప్రేమికుడు జక్కుల వెంకటేష్



**"చిన్న చిన్న సామాన్య సంఘటన లు సైతం మనిషి జీవితాన్ని ప్రభావితం చేసి ఘననీయమైన మార్పు తీసుకొస్తాయన డా నికి.. ఉదాహరణ జక్కుల వెంకటేష్ జీవితం.అయన ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రనికి చెందిన వ్యక్తి. సీదా సాధ జీవితం, కుటుంబ పోషనార్థం చిరు వ్యాపారం. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి. కానీ ప్రజాపక్షం లో ఉంటూ...స్థానిక రాజకీయాలను ప్రభావితం చేస్తూ...అధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజాన్ని మంచి త్రోవ లో ముందుకు తీసుకెతున్న ఒక సామాన్య వ్యక్తి కథనం.**



**తెలంగాణ బ్యూరో మార్చి 09 (రిపబ్లిక్ న్యూస్)** జక్కుల వెంకటేష్ జీవనం నల్లేరు పై నడక ఏం కాదు. బ్రతుకు దేరువుకై ఎక్కడెక్కడో తిరోగోచ్చి 11 సంవత్సరాల క్రితం భార్య పిల్లల తో బోథ్ కు వచ్చి తన వద్ద ఉన్నా 400 వందల రూపాయల పెట్టుబడి తో చిన్నగా కూరగాయల వ్యాపారం ప్రారంభించి ఇప్పుడు సంతోషంగా పూజ సామాగ్రీ షాప్ నడిపిస్తూ సంతోషంగా ఉన్నాడు.వివరాల్లోకి వెళ్తే 4 సంవత్సరం ల క్రితం జరిగిన ఒక సంఘటన ఆయనను పక్షి ప్రేమికుడిగా మార్చింది. అది ఎలాగంటే వేసవి కాలం లో తన షాప్ లో ఉన్నప్పుడు తన షాప్ ముందర ఒక పిచ్చుక గిల గిల కొట్టుకుంటూ కనిపించింది. ఆ పిచ్చుకకు వాళ్ళ పాప నీళ్లు తాపుదాం అని ప్రయత్నించే లోపు ఆ పిచ్చుక చనిపోవడం పాప ముఖం లో భాధను చూసి పక్షుల కు ఏదైనా చేయాలి అని సంకల్పించడం జరిగింది. పక్షులకోసం ఏమైనా చేయాలి అనే ఆలోచన తో పాటు ఎలా చేయాలి ఏం చేయాలి అనే ప్రణాళిక చేయనారంభించారు. బోథ్ లోని ఎంపీడీఓ ఆఫీస్, పోలీస్ స్టేషన్ ల వద్దా చెట్లు ఎక్కువ ఉండటం వలన నీటి తోట్టెలను ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుకున్న గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణ లత మరుసటి రోజు పిలిపించి పిల్లల అందరికి పక్షుల పై అవగాహనా కల్పించి పాఠశాల లో నీటి తోట్టెలు ఏర్పాటు చేయించడం జరిగింది. ఇలా పక్షుల సంరక్షణ గూర్చి మెసేజ్ ఎక్కువ మందికి చేరాలి అనే ఉద్దేశం తో...వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, దేవాళయాలు, పాఠశాల లు, అధికారులు, రాజకీయ, ఆధ్యాత్మిక, సామాజిక ప్రముఖులను కలుస్తూ నీటి తోట్టెలు, బర్డ్ ఫీడర్ లు బహుమాణంగా ఇస్తూ... వారి చేతుల మీదుగా ఏర్పాటు చేసి, మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయడం జరుగుతుంది.ఇలా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నో పాఠశాల లో తిరుగుతూ పక్షులు, మూగజీవాలకు నీరు, ఆహరం, గూడు ఏర్పాటు చేయాలి అని, ప్రకృతి సేవా చేయాలి అని చెప్పడం జరుగుతుంది. పిల్లలచే నీటి తోట్టెలు, బర్డ్ ఫీడర్ లు, పక్షి గూడులు తయారు చేయించి పెట్టడం జరుగుతుంది. ప్రకృతి ని కాపాడతాం అని ప్రతిజ్ఞ చేయించడం జరుగుతుంది. పిల్లలకు... పక్షుల ఆవశ్యకత, పక్షుల వల్ల లాభలు,అవి అంతరించిపోవడానికి కారణాలు, వాటి సంరక్షణ చర్యలు,మనిషిగా మన బాధ్యత లు, ప్రకృతి రక్షణ, గాలి, నీరు, మృత్తిక, ధ్వని కాలుష్యాలు,ప్లాస్టిక్ నిర్మూలన, ప్రకృతి ఇచ్చిన వనరులను కాపాడుకోవడం, మొక్కలు నాటడం కాపాడుకోవడం, గోవుల గూర్చి, ఇంకుడు గుంతలు, పుట్టిన రోజు, వివాహదీ శుభకార్యాలలో పక్షిగూడు, బర్డ్ ఫీడర్, మంచి పుస్తకాన్ని బహుమాణంగా ఇవ్వాలి అని అనే విషయాల పై అవగాహన కల్పించడం జరుగుతుంది. ఇట్టి విషయం ఒక సామాజిక ఉద్యమం లా మారి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జనాలు నీటి తోట్టెలు, బర్డ్ ఫీడర్ లు, పక్షి గూళ్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది. తన స్వంత ఖర్చుల తో ఇంతటి బృహత్కార్యాన్ని చేపట్టిన జక్కుల వెంకటేష్ పలువురి ప్రశంసలు పొందుతున్నాడు.ఆయన తో మాట్లాడితే... మనిషి ప్రకృతి తో స్నేహం చేసినరోజు పూర్తి ఆరోగ్యం గా, ఆనందంగా ఉన్నాడు. ఎప్పుడైతే ప్రకృతి ని మరిచి కేవలం అభివృద్ధి పేరుతో శాస్త్ర సాంకేతికత పైనే ఆధారపడుతూ... ప్రకృతి ధ్వంసం చేస్తూ ఉంటున్నాడు కాబట్టి ఇంతటి ఆందోళనలో బ్రతుకుచున్నాడు. మనిషి మనుగడకు ప్రకృతి, పారిశ్రమీకరణ రెండు అవసరమే. కనీసం నా వల్ల ప్రకృతి లో కొన్ని జీవులు బ్రతికిన చాలు. నా జీవితం ధన్యం ఐనట్లే నా జన్మ సార్థకం ఐనట్లే అని అంటాడు. మన మానవ జీవనం మనుగడ ప్రకృతి తోనే ముడిపడి ఉంది అని అంటాడు







printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com